AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY








akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 151 | మంగళవారం 23, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల :రూ.5.00




# రాముని ప్రాణ ప్రతిష్ఠ

- ఇక టెంట్లో ఉండాల్సిన పనిలేదు
- శతాబ్దాల నిరీక్షణకు తెర
- సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈ ఉజ్వల ఘట్టం
- ఎక్కడో లోపం వల్లే ఇన్నాళ్ల నిరీక్షణ
- అందుకు రాముడిని క్షమాపణలు కోరుకుంటున్నా
- మన అస్తి..అస్తిత్వం..సత్యం అంతా రాముడే
- కొత్త కాలచక్రం మొదలయ్యింది
- ఉద్వేగపూరిత ప్రసంగంలో ప్రధాని మోడీ

వివరాలు 2లో..



రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు.. ఇక టెంటులో ఉండాలసిన ఖర్మ రాముడికి లేదు... నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్వేగ భరితమైన ప్రసంగం చేశారు. 'సియావర్ రామ్ చంద్ర కీ జై, హమారే రామ్ ఆ గయా హై' అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరాకాలు మధ్య తన ప్రసంగాన్ని ప్రారంభించారు.



# సీఎం రేవంత్ ఆదేశాలతో మెట్రో ఫేజ్-2 రూట్ మ్యాప్ సిద్ధం

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూట్‌మ్యాప్ ఖరారైంది. సీఎం రేవంత్ ఆదేశాలతో ఫేజ్-2 రూట్‌మ్యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. 70 కిలోమీటరల్ కొత్త మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేలా అధికారులు ప్రతిపాదించారు. ఫేజ్-2 విస్తరణలో భాగంగా చాంద్రయాణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు పొడిగించారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ ఉన్న రెండో కారిడార్ చాంద్రయాణగుట్ట వరకు పొడిగిస్తూ ప్రతిపాదించారు. కొత్తగా మరో నాలుగు కారిడార్లలో మెట్రో రైలు మార్గం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కారిడార్-2లో ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు, ఫలక్‌నుమా నుంచి చాంద్రయాణగుట్ట క్రాస్ రోడ్డు వరకు 1.5 కిలోమీటర్లు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కారిడార్-4లో నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 29 కిలోమీటర్లు వేయాలని సూచించారు. నాగోల్, ఎల్బీనగర్, చాంద్రయాణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో వెళ్లేలా ప్రతిపాదించారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఎమ్మెల్సీ కవిత కౌంటర్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. "అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే మీరు ఎందుకు రాజకీయ రంగు పులుముతున్నారు.. ? భారత జాగృతి సంస్థ కోరడమే మీకు అభ్యంతరమా? లేక అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా..?? అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా.. ? స్ఫూర్తిదాయక వీరులకు మీరిచ్చే గౌరవం ఇదేనా" అని కవిత ప్రశ్నించారు.

వార్త 2లో

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

- సోషల్ మీడియా దుష్ప్రచార ప్రభావం
- అభూతకల్పనలు, అబద్ధాల ప్రచారం
- ఓటమికి ఇదే కారణమంటూ కెటిఆర్ విశ్లేషణ



2లో

పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్ట లేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్ధాలతో ప్రజల ను తప్పదోవ పట్టించారని విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆ ర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవుతాయన్నారు.

# అయోధ్య కార్మికులకు ప్రధాని ప్రశంసలు

## కార్మికులపై పూలవర్షం చల్లిన మోడీ

అయోధ్య, అక్షిత ప్రతినిధి :

అయోధ్య రామ మందిర్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ ఆలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ కార్మికులపై గులాబీ పూలవర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని..ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోదీ అన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రాణ ప్రతిష్టకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తి చేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సంబంధించి ప్రధాని మోదీ కార్మికులతో మాట్లాడుతూ.. తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని.. వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారిని కలుసుకుని ప్రోత్సహించారు.



# శ్రీరామ ప్రాణప్రతిష్ఠకు రాష్ట్రపతి ముర్ము ఎందుకు రాలేదు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్ము ఎందుకు రాలేదని తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి ప్రశ్నించారు. సోమవారం నాడు సెక్రటేరియట్ మీడియా పాయింట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత దేశ రాష్ట్రపతి గిరిజన మహిళ అని అందుకనే ఆమెను ఆహ్వానించ లేదా అని నిలదీశారు. స్వాతంత్రం రాకముందు ఎస్సీ, ఎస్టీలను దేవాలయాలకు రానివ్వకపోవడంతో పోరాటాలు జరిగాయని చెప్పారు.

# ప్రజల గుండె చప్పుడు వినేందుకు ప్రజా వాణి

వార్త 8లో

# బాలరాముడికి కలువలతో మోడీ పూజలు

## ప్రత్యేకంగా తెప్పించి సమర్పణ



**అయోధ్య, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా రామనామం మార్మోగింది. అందరి చూపూ అయోధ్య వైపే. గర్భగుడిలో కొలువుతీరిన బాలరాముడిని చూసి భక్తులు పులకరించిపోయారు. 500 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందన్న ఉద్విగ్న క్షణాల మధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక వైభవంగా పూర్తయ్యింది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ముగిసింది. సరిగ్గా మధ్యాహ్నం కాలంలో ఈ క్రతువు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ ఘట్టం పూర్తైంది. ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన స్క్రీన్స్‌లో ప్రాణ ప్రతిష్ఠ తంతుని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రధాని మోదీతో పాటు 14 జంటలు ఈ క్రతువులో పాల్గొన్నాయి. ఈ ముహూర్తాన ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిపోయింది. అయితే పూజ సమయంలో మోదీ...శ్రీరాముడికి కలువ పూలతో పూజ చేశారు. పూజకు ఎన్నో పూలు ఉపయోగిస్తాం..కానీ...కలువ పూలు మరింత ప్రత్యేకం హిందువులు కలువపూవును పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ పువ్వు స్వచ్ఛత, జ్ఞానం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. బురద నీటి నుండి ఉద్భవించే ఈ పూలు ఆధ్యాత్మిక జ్ఞానోదయం, అంతః సౌందర్యం అభివృద్ధి చెందడానికి సూచనగా భావిస్తారు. కలువ పూలతో పూజ చేస్తే కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని, చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయని చెబుతారు. హిందూధర్మంలో కలువ పువ్వుకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. ఇది వివిధ దేవతలతో సంబంధం కలిగి ఉంటుంది. సాధారణంగా మతపరమైన వేడుకలు, ప్రార్థనల సమయంలో భగవంతునికి ఈ పుష్పాన్ని సమర్పిస్తారు. హిందూ పురాణాలలో, సరస్వతీ దేవి, లక్ష్మి దేవి కలువ పూలపై కూర్చుని ఉన్నట్టు చెబుతారు. కలువ పూలు ఆయా దేవతల ఉనికిని, ఆశీశ్సులను సూచిస్తుంది. మనిషిలో జ్ఞానం, కరుణ, ప్రేమ వికసించడాన్ని ప్రతిబింబిస్తుంది కమలం.

# శ్రీరాముడికి ప్రధాని తొలిహారతి

## పట్టు వస్త్రాలు, వెండికిరీటం సమర్పణ



**అయోధ్య, అక్షిత ప్రతినిధి :**

శ్రీరామ..నామం పేరు మాత్రమే కాదు. భక్తజనకోటి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వేదమంత్రం. ఆనాడు.. హనుమంతుడికి సీతమ్మ ఇచ్చిన ముత్యాలహారంలో తన రామయ్య జాడ లేదని తిరస్కరించిన ఆ పవనసుతుడే రామభక్తిలో మనందరికీ ఆదర్శం. పట్టాభిషిక్తుడి రాజ్యాన్ని పరిపాలిస్తాడని అంతా భావిస్తున్న సమయంలో తండ్రి మాటను ధిక్కరించలేక 14 ఏళ్లు అరణ్యవాసం చేసిన ఆ రాఘవుడు మళ్లీ తమ రాజ్యానికి విచ్చేసిన ఆధ్యాత్మిక సంబురంలో అయోధ్య నగరం పులకరించింది. నిర్ణయించిన సమయానికే శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. 11 రోజులగా ఉపవాసంలో ఉన్న ప్రధాని మోదీ శ్రీరామచంద్రుడికి పట్టువస్త్రాలు, వెండి కిరీటం సమర్పించారు. 12 గంటల 29 నిమిషాలకు అభిజిత్ లగ్న శుభముహుర్తాన బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. స్వామివారికి మొదటి హారతి ప్రధాని మోదీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా పాల్గొన్నారు. రామజన్మభూమి అయోధ్యలో రామందిరం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రుడికి ప్రధాని మోదీ పట్టువస్త్రాలు, వెండి కిరీటం సమర్పించారు. అనంతరం పూజలు నిర్వహించారు. స్వామికి తొలిహారతి ఇచ్చారు. దేశంలోని ప్రముఖులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం శ్రీరామచంద్రుడి ఫోటోలు మొట్టమొదటిసారిగా బయటికి వచ్చాయి. దివ్యమైన రూపంతో భక్తులకు శ్రీరాముడు దర్శనమిచ్చాడు. రాముడిని చూడడానికి రెండు కళ్లు సరిపోవడం లేదని భక్తులు చెబుతున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఎమ్మెల్సీ కవిత కౌంటర్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. "అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే మీరు ఎందుకు రాజకీయ రంగు పులుముతున్నారు.. ? భారత జాగృతి సంస్థ కోరడమే మీకు అభ్యంతరమా? లేక అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా..?? అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా.. ? స్ఫూర్తిదాయక వీరులకు మీరిచ్చే గౌరవం ఇదేనా" అని కవిత ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో రాజకీయాల కోసం, సంకుచిత మనస్తత్వంతో, ఈ మహా కార్యాన్ని అవహేళన చేయరని ఆశిస్తున్నానని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి అని.. అందుకే ఈ ఏడాది ఏప్రిల్ 11వ తేదీ నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా.. యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానని కవిత తెలిపారు.

# రాముని ప్రాణ ప్రతిష్ట

## ఇక టెంట్లో ఉండాల్సిన పనిలేదు

## శతాబ్దాల నిరీక్షణకు తెర

## సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈ ఉజ్వల ఘట్టం

## ఎక్కడో లోపం వల్లే ఇన్నాళ నిరీక్షణ

## అందుకు రాముడిని క్షమాపణలు కోరుకుంటున్నా

## మన ఆస్తి..అస్తిత్వం..సత్యం అంతా రాముడే

## కొత్త కాలచక్రం మొదలయ్యింది

## ఉద్వేగపూరతి ప్రసంగంలో ప్రధాని మోడీ



**అయోధ్య, అక్షిత ప్రతినిధి :**

రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు..ఇక టెంటులో ఉండా÷–లసిన ఖర్మ రాముడికి లేదు... నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ట అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. 'సియావర్ రామ్ చంద్ర కీ జై, హమారే రామ్ ఆ గయా హై' అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరాకాలు మధ్య తన ప్రసంగాన్ని ప్రారంభించారు. వేలాది సంవత్సరాల తర్వాత కూడా రామప్రతిష్ఠ జరిగిన ఈరోజును ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. రాముని దివ్యాశీస్సులు ఈరోజు మనం అంతా చవిచూస్తున్నామని అన్నారు. శతాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ శ్రీరాముడు ఎట్టకేలకు మనముందుకు వచ్చారని అన్నారు. శతాబ్దాల సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈరోజు రాముడు తిరిగి వచ్చారని అన్నారు. దశాబ్దాల పాటు న్యాయపోరాటం జరిగిందని, న్యాయాన్ని గెలిపించిన భారతదేశ న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈరోజు రాముడికి క్షమాపణ చెప్పుకుంటున్నానని, మన ప్రయత్నాల్లో, త్యాగాల్లో ఎక్కడో లోపం జరిగి శతాబ్దాలుగా ఈరోజు కోసం నిరీక్షించాల్సి వచ్చిందని మోదీ అన్నారు. ఈరోజు అందరి కల సంపూర్ణమైందని, శ్రీరామచంద్రుడు అందర్నీ తప్పనిసరిగా క్షమిస్తారని తాను నమ్ముతున్నానని చెప్పారు. జనవరి 22వ తేదీన సూర్యుడు అత్యద్భుతమైన మెరుపులతో కాంతులు వెదజల్లారని, 2024 జనవరి 22వ తేదీ కేవలం క్యాలెండర్ మీద రాసిన రాత కాదని, సరికొత్త కాలచక్రానికి కేంద్రస్థానమని అన్నారు. రామ్‌లల్లా ఇంకెంతమాత్రం టెంట్‌లో కాలం గడపాల్సిన అవసరం లేదని, ఆయన భవ్యమైన రామాలయంలోనే కొలువుతీరుతారని చెప్పారు. రామాలయం జాతీయ ప్రజ్ఞకు సంకేతమని, విశ్వాసాలకు ప్రతీక అని, రాముడు దేశానికి పునాది అనిది, భారతదేశ ఆలోచనా విధానానికి, న్యాయానికి రాముడు ప్రతీక అని కొనియాడారు. దేశ కీర్తిపతాకం శ్రీరాముడని, రాముడిని గౌరవించుకుంటే ఆ ప్రభావం శతాబ్దాలు, వేలాది సంవత్సరాల పాటు ప్రజలపై ఉంటుందని అన్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ పేరుపేరునా ప్రధాని అభినందనలు తెలిపారు. దీనికి ముందు, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనతో యావద్దేశం పులకించింది. నభూతో నభవిష్యతి అనే రీతిలో నిర్వహించిన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలతో ముగియడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఉపవాస దీక్షను విరమించారు. ప్రధాన అర్చకుల నుంచి పవిత్ర తీర్థాన్ని స్వీకరించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయోధ్య రామాలయ జ్ఞాపికను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి బహూకరించారు. 'పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఈ రోజు రామ భక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారు. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ శుభ గడియల్లో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారు. స్వాతంత్య్రం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశాం. ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారమైంది. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపు కుంటోంది. ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిపించిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 'ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నా. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కణకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ' అని మోదీ కొనియాడారు. త్రేతా యుగంలో ప్రజలు రాముడు 14 ఏళ్ళు ఎదురు చూస్తే.. అయోధ్య వాసులు 500 ఏళ్ల నుంచి ఈ సమయం కోసం ఎదురు చూశారని అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం అయోధ్యలో జరిగిన సభలో మోదీ తెలిపారు. వెయ్యేళ్ల తరువాత కూడా ఈ రోజును గుర్తుంచుకుంటారు..సరయూ నదికి... అయోధ్యపురికి నాప్రణామాలు.. రాముడు ఉన్న చోట హనుమంతుడు ఉంటాడు. ఎన్నో ఏళ్లు.. పోరాటాలు.. బలిదానాల తరువాత అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. అనుకున్న చోటే రామాలయం నిర్మించాం. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఈ అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృష్టవంతులు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు' అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

## సోషల్ మీడియా దుష్ప్రచార ప్రభావం

## అభూతకల్పనలు, అబద్దాల ప్రచారం

## ఓటమికి ఇదే కారణమంటూ కెటిఆర్ విశ్లేషణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవుతాయన్నారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని.. అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమాంస వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించాలన్నారు. సాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీఆర్ఎస్‌ను కాలుస్తారట అంటూ వ్యాఖ్యలు చేశారు. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ – బీజేపీ అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. అదానీని రాహుల్ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలే పార్టీకి కథనాయకులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో నల్లగొండ నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. చివరిగా నల్లగొండ రివ్యూ చేస్తున్నామని గత 16 సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. నల్లగొండ లో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిందన్నారు. ఎక్కడా ఓటమి పై అనుమానాలు రాలేదు కానీ ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయన్నారు. సూర్యాపేట లో మాత్రమే గెలిచామని.. పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి కి అనేక కారణాలు ఉన్నాయి .. ఈ పార్లమెంటు సన్నాహక సమావేశాలు ఆరంభం మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్ష లు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియా లో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిపి కొట్ట లేక పోయామని.. అవతలి వాళ్లు అభూత కల్పనలు ,అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు ..కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీ కి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించు కోవాలన్నారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు .అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారని విమర్శలు ఇచ్చారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోనీది ..అయినా వదిలి పెట్టమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేనీదుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమానీస వీడాలి ..ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని పిలుపునిచ్చారు. కోమటి రెడ్డి గత నవనీబర్ లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డి కే పంపండని సూచించారు. సాగర్ ఆయకట్టు కు కాంగ్రెస్ పాలన లో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగినీచి తెలంగాణ జుట్టు ను కాంగ్రెస్ కేంద్రం చేతి లో పెడుతోందని.. శ్రీ రాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండ బెడు తోందన్నారు. కరెంటు కోతలు అపుడే మొదలు అయ్యాయి .. కాంగ్రెస్ బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసనీ లో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీ ఆర్ ఎస్ ను కాలుస్తారట.. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ బీజేపి అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. రాహుల్ అదానీ ని దొంగ అన్నారు రేవంత్ దొర అంటున్నాడని విమర్శించారు. కేసీఆర్ పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది ..ఈ పరిస్థితి ని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలన్నారు. కాంగ్రెస్ కు ఇప్పటికే అనేక వర్గాలు దూరం అయ్యాయి ..నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో సమష్టి గా పనిచేసి గెలుద్దామని కేటీ÷–ర్ పిలుపునిచ్చారు. జనవరి 3 ఆదిలాబాద్ తో ప్రారంభమైన సమావేశాలు నల్లగొండతో ముగిశాయి.



# ధరణిపై లోతుగా అధ్యయనం

## త్వరలోనే మధ్యంతర నివేదిక

## ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'ధరణి'లో ఉన్న సమస్యలను అర్థం చేసుకుంటున్నామని.. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ తెలిపారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ధరణి' లొసుగులపై చర్చిస్తున్నామని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సమస్యలపై కొంతమంది కలెక్టర్లతో సమావేశం అవుతామన్నారు. మీ సేవలో ఉన్న సమస్యలు, అగ్రికల్చర్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా సమావేశం అవుతామని చెప్పారు. ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి చాలా సమయం పడుతుందని అన్నారు. నివేదిక వచ్చాక ప్రభుత్వం 'ధరణి'పై స్పందిస్తుందని రేమండ్ పీటర్ తెలిపారు. 'ధరణి' కమిటీ సమస్యలను పరిష్కారం చేయదు.. మార్పులు, చేర్పులు, సలహాలు ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు సునీల్ తెలిపారు. ఇందులో ఉన్న ప్రా÷–లబెమ్స్ అన్నింటిని జిల్లా పరిధిలో పరిష్కరిస్తామని చెప్పారు. ధరణి ఒక్కటే సమస్య కాదని... ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా చర్చించాలని అన్నారు. ప్రతి రాష్ట్రంలో భూముల వివరాలను కంప్యూటర్లలో రికార్డుల్లోకి ఎక్కించారన్నారు. 'ధరణి' సమస్యలపై చాలామంది కోర్టుకి వెళ్లారన్నారు. రైతుకు భూమి ఉండి.. రికార్డులో భూమిని నమోదు చేయకపోతే వారు చాలా ఇబ్బంది పడుతున్నారని సునీల్ చెప్పారు. మధ్యంతర కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి అన్నారు. లక్షల మంది రైతులు భూమికి సంబంధించిన పాసు బుక్కులు లేకపోవడంతో వారికి లబ్ది చేకూరడం లేదన్నారు. చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు, మూడు అంచెలుగా 'ధరణి' కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని కోదండరెడ్డి అన్నారు.

# టైమ్‌స్క్వేర్‌లో ప్రత్యక్ష వీక్షణం

న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రామనామజపంతో మారుమోగింది. అయోధ్యలోజరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఇక్కడ ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో భక్తులు పెద్దయెత్తున టైమ్ స్క్వేర్ కూడలికి చేరుకున్నారు. భారతదేశానికి చెందిన భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి, జై శ్రీరామ్, జయహో రామ్ జీ అంటూ నినాదాలు చేసారు. మరికొందరు రాముడిపై పాటలు పాడారు. భజనలు ఆలపించారు. చాలామంది శ్రీరాముడి బొమ్మ ఉన్న జెండాలు చేతబట్టుకున్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోదీ మరి కొద్దిసేపట్లో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ వేడుక చూసేందుకు వేలాదిమంది ఇక్కడికి చేరుకున్నారు.

# పిల్లలపై కుక్కల దాడి ఘటన కలచివేసింది







## రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ

### ఆసుపత్రి లో చిన్నారిని పరామర్శించిన మంత్రి వర్యులు...

### కుక్కల, కోతుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

పిల్లల పై కుక్కల దాడి ఘటన తనను కలచివేసింది రాష్ట్ర దేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అవేదన వ్యక్తం చేశారు. నగర పరిధి 21 వ డివిజన్ ఎల్ బి నగర్ లో ఆదివారం జరిగిన కుక్కల దాడి లో గాయపడి గార్డియన్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి పరామర్శించి దైర్యం చెప్పి ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భం మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆడుకునే పిల్లలపై కుక్కలు దాడి చేశాయని, ఇదే క్రమం లో తప్పించుకునే క్రమం లో బాబు పరుగెత్తి ఇంటి గద్దెపై పడడం వల్ల తీవ్ర గాయాలయ్యాలని, చేతుల పై కుక్క గాట్లు ఉన్నాయని, పిల్లలకు అంటి రెబిస్ ఇంజక్షన్ లు ఇవ్వటం జరిగిందని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి ఎన్ ఓ సి అందజేసి ప్రభుత్వ పరంగా చికిత్స అందజేసి ఆదుకుంటామని అన్నారు.బల్దియా నుండి ప్రతి రోజు 30 కుక్కలను పట్టుకొని 20 కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి 2-3 రోజులు పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని, కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసే క్రమంలో పిల్లలు కనకుండా ఆపరేషన్ లు నిర్వహించి సంతానోత్పత్తి నీ కట్టడి చేయడం జరుగుతుందని, కుక్కలు ప్రత్యేక వేసవి సీజన్ లో ఉద్రేకం గా ఉంటాయని(సంతానోత్పత్తి సమయం లో) ఇలాంటి తరుణం లో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను కుక్కలు సంచరించే ప్రాంతం లోకి పంపకుండా ఉండడం మంచిదని అన్నారు. గతం లో మాదిరి గా కుక్కలకు విషాహారం ఇచ్చి చంపడానికి వీలులేదని, పెటా, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు మూగా జీవాల సంరక్షణకు పనిచేస్తున్నాయని తెలిపారు. కుక్క లకు ముందస్తు గా రాబీస్ ఇంజక్షన్లు ఇచ్చి కరిచినా, గాయం కలిగిన ప్రమాదం కలుగకుండా చేయడం జరుగుతుందని, ఎప్పటి కప్పుడు జీ డబ్ల్యు ఎం సి అధికారులు అప్రమత్తం గా ఉంటూ ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారని,ఘటన అత్యంత బాధాకరం అని, కుక్కలు,కోతుల నియంత్రణకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తామని,కుక్కలు ఉద్రేకం గా ఉండే సీజన్ లో ప్రజలు కుడా అప్రమత్తం గా ఉండాలని ఈ సందర్భం గా మంత్రి సూచించారు. ఇట్టి కార్యక్రమం లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా,సి ఎం హెచ్ ఓ పాల్గొన్నారు.

## వరంగల్ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపనేని



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అయోధ్య లో రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆ రాముల వారి ప్రాణ ప్రతిష్ట వరంగల్ నగరంలో అండర్ బ్రిడ్జ వద్దనున్న స్వీట్ షాప్ యజమాని రాజేష్ ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన ప్రాణ ప్రతిష్ట ఉత్సవముకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## ప్రజల మన్ననలతో దిన దినాభవృద్ధి సాధించాలి ...మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ టైల్స్ యూనియన్ అధ్యక్షుడు జన్ను సునీల్ నూతనంగా ఏర్పాటు చేసిన టైల్స్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు కానుగంటి స్వామి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు రెండు కోట్ల తొంబై ఒక లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ స్థానిక శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ చే కలిసి పాల్గొన్నారు .దానిలో బాగంగా భీమా నగర్ కాలనీ నందు పార్క్ కాంపౌండ్ వాల్ నిర్మాణం,సాయి గణేష్ నగర్ కాలనీ, సాగర్ ఎంక్లేవ్ కాలనీ,ద్వారకా నగర్ కాలనీ, విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కాలనీ,ఆర్.కె.ఆర్.ఎంక్లేవ్ నందు సీ.సీ.రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,రఘుమరెడ్డి,శివారెడ్డి, నాగిరెడ్డి, సయ్యద్ ,చారి,సాయి యాదవ్ మరియు సీనియర్ నాయకులు ,ఉద్యమకారులు,వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

సోమవారం అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ మరియు నాగోల్ డివిజన్ పరిధిలోని రామాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,అనిల్ చౌదరి ,చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రాముడు విగ్రహ ప్రతిష్ట

### ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన భక్తులు



**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కోడంగల్ నియోజకవర్గం పరిధిలోని అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి పురస్కరించుకొని కొడంగల్ పరిధిలోని రామాలయంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు స్వామివారి పాదాల వద్ద స్వర్ణపుష్పాల నుంచి అర్చన చేశారు శ్రీ రామ రథంతో పట్టణములో రథయాత్ర చేపట్టారు వేద మంత్రాలతో మంగళ వాయిదాలు హరిదాసుల కీర్తనలు మధ్య అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడు రథయాత్ర కొనసాగింది. శోభయాత్ర సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శన లు, ఆటపాటలతో జెండాలతో ఊరేగింపుతో జైశ్రీరామ్ నినాదలతో కాషాయ జెండాలను ఊరేగించారు. దీంతో పట్టణంలో ని ప్రధాన ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

## అయోధ్యలో కొలువుదీరిన బాల రాముడు నగరంలో సీతా రాముల ఆలయంలో ప్రత్యేక పూజలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

కోట్లాది ప్రజల నిరీక్షణకు తెరదించుతూ అయోధ్యలో అపురూప రామ మందిరం ఆవిష్కృతమైన సందర్భంగా,జయజయ ధ్వానాల మధ్య బాల రాముడు ఆలయంలో కొలువుదీరినా అపురూప ఘట్టాన్ని అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమన్ని పురస్కరించుకుని ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ , అల్విన్ కాలనీ శ్రీ సీతా రాముల వారి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నల్ల సంజీవ రెడ్డి,కృష్ణ ముదిరాజ్ ,మనెపల్లి సాంబశివరావు,రమేష్ గౌడ్ ,సంగారెడ్డి,బెనర్జీ,పవన్ గౌడ్, శ్రీనివాస్,పరమేష్,మల్లేష్,వెంగల్ రెడ్డి,చారి,బాలరాజు గౌడ్,రమణ రెడ్డి,శ్రీను,సూదమై,కృష్ణ రెడ్డి,దామోదర్ రెడ్డి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వసలహా దారుల టిపిసీసీ ప్రధాన కార్యదర్శి







## జెరిపేటి జైపాల్ సత్కారం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నీ నిర్మాణంలో బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా సీనియర్ నేతల సేవలను వినియోగించుకుని పార్టీ పటిష్టతకు ఉపయోగపడే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నియమించిన సలహాదారులు వెం నరేందర్ రెడ్డి , మల్లు రవి , షబ్బీర్ అలీ లను టి.పి.సి.సి జనరల్ సెక్రెటరీ జేరిపెట్ జైపాల్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జెరిగింది ఈ కార్యక్రమంలో రాజేందర్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య , చంద్రయ్య లు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో జైశ్రీరామ్ ఉత్సవం

### - ఆకట్టుకున్న చిన్నారుల జైశ్రీరామ్ అక్షరాలతో ప్రదర్శన






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం జై శ్రీరామ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు జై శ్రీరామ్ అక్షరాల ఆకృతిలో నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది. జై శ్రీరామ్ ఫ్లాష్ కార్డ్స్ తో విద్యార్థులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అయోధ్య రామాలయం లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహొత్సవం సందర్భంగా పాఠశాలలో ఈ జై శ్రీరామ్ ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. అయోధ్య లైవ్ కార్యక్రమాన్ని పాఠశాల చిన్నారులు స్క్రీన్ పై తిలకించి పులకించి పోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ 500 సంవత్సరాల నాటి కల సోమవారం సాకారమైన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక సంబరాలు నిర్వహిస్తున్నారన్నారు. పితృవాక్య పరిపాలనకు జగదభి రాముడు ప్రతీకగా నిలిచి ధర్మ సంరక్షణ కోసం కృషి చేసిన మహా వ్యక్తి అని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పాదయాత్ర ఆదరణ తట్టుకోలేక బిజేపి అడ్డుకుంటుంది- జెర్రిపోతుల అంజని

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రాహుల్ గాంధీ పాదయాత్ర కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక బిజేపి పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డుకుంటూన్నారని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆరోపించారు.నిన్న మీడియాతో మాట్లాడుతూరాహుల్ పాదయాత్ర ను అడ్డుకునే ప్రయత్నం చేసిన బీజేపీ కార్యకర్తలకు రాహుల్ గాంధీ వారికి అభివాదం చేస్తూ తన పాదయాత్రను కొనసాగించాని అన్నారు.గతంలో రాహుల్ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర విజయవంతం అయిందని ఇప్పుడు చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర కూడా విజయవంతం గా పూర్తి చేస్తారాని అన్నారు.ఎన్ని అవాంతరాలు సృష్టించిన ప్రజలు రాహుల్ గాంధీకి అండగా ఉన్నారని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అంజని అన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# ఓటు మన అస్తిత్వం




ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ఆ దేశ స్థితిగతులను ప్రభావితంచేసే శక్తి ఓటుకుంది. 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు, మనలో నుంచే వచ్చింది' అంటాడు గాంధీజీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే..ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మనోభావాలను ప్రకటించే ఆయుధం ఓటు. ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. 'ఓటు అనే ఆయుధంతో/ పోరాడుతావో/ నోటు అనే వ్యసనంతో/ మరణిస్తావో'నని ఓ కవి అన్నట్టు-ఆ ఓటు.. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. భారత రాజ్యాంగంలోని 324 అధికరణం ద్వారా కల్పించిన ఈ సార్వత్రిక ఓటు హక్కు 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఓటుకున్న ప్రాధాన్యతను, విలువను దేశ ప్రజలందరికీ తెలియజెప్పేందుకు, అర్హులైన యువతీయువకులను ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జనవరి 25న 'జాతీయ ఓటర్ల దినోత్సవం' నిర్వహిస్తారు.

ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గతేడాది నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బోగస్ ఓట్లు చర్చనీయాంశంగా మారింది. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు చేయడం, ఒకే ఇంటి నెంబరులో పది-ఇరవై మంది కంటే మించి ఓటర్లు వుండడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తిరుపతి ఉపఎన్నికలో 30 వేలకు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు ఆనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఐఎఎస్ ఆఫీసర్ ఐడీ నుంచే డౌన్‌లోడ్ అయినట్టు నిర్ధారణ అవడంతో ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపునకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడమే దీనికి కారణం. సాధారణంగా ఎవరైనా వ్యక్తి మరణిస్తేనో, ఇతర ప్రాంతాలకు వెళితేనో ఓటు హక్కును తొలగించాలని ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తారు. అయితే, ఇటీవల ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించేందుకు భారీగా ఫారం-7 దరఖాస్తు చేసినట్లు తీవ్ర ఆరోపణలొచ్చాయి. అన్నిరకాల ఎన్నికల్లోనూ ఈ బోగస్ ఓట్లు నమోదవుతున్నాయి. దీనిపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమూ పరిపాటిగా మారింది. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే విధంగా బోగస్ ఓట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఏదిఏమైనా ఎన్నికలకు ప్రాథమిక ఆధారం ఓటర్ జాబితా. అది తప్పుల తడికగా వుంటే జరిగే ఎన్నిక కూడా అలాగే వుంటుంది. అయోగ్యులు అందలం ఎక్కడానికి అది తొలి మెట్టు అవుతుంది. కాబట్టి ఓటరు జాబితా ప్రక్షాళన జరిగితీరాలి. అర్హులందరూ జాబితాలో వుండేట్లు, అనర్హులు ఒక్కరు కూడా లేకుండా ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి.'కూటికి గుడ్డకున్ ప్రజలు, కొంగరవోవుచుండ నీటుగా/ మోటారూబండ్లపై నగదు మూటలతో కలవారి వోటు భి/ క్షాటన సాగుచున్నయది జాగ్రత! దేశ నివాసులారా! మీ/ యోటులు స్వీయభారత సముజ్వల గాత్రికి సూత్ర బంధముల్' అంటాడు జాషువా. అయోగ్యులకు ఓటు వేస్తే దేశాన్ని సమస్త కష్టాలకు గురిచేస్తారని 60వ దశకంలోనే ఆయన హెచ్చరించాడు. క్రియాశీలకంగా పాల్గొనాల్సిన యువత.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఉంటోంది. చదువుకున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. 'మీకు ఓటు హక్కు ఇచ్చింది రాజులా బతకమని, బానిసలా బతకమని కాదు' అంటారు అంబేద్కర్. 'ప్రతి ఓటును లెక్కించడం, ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకూడదు' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించే ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పాత, కొత్త ఓటర్లు ముసాయిదాలో తమ ఓటును సరిచూసుకోవాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 'జాగ్రత్త/ ప్రతీ ఓటూ/ ఒక పచ్చి నెత్తురు మాంసం/ చూస్తూ చూస్తూ వేయకు ఎదో గద్దకు/ అది కేవలం కాగితం మీద గుర్తు కాదు/ జీవితం కింద ఎర్తు' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. విచక్షణతో ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది.

## ఐస్ప్రౌట్ మరింత విస్తరణ

**హైదరాబాద్,**

ఆఫీస్ స్థలాల నిర్వహణ సంస్థ ఐస్ప్రౌట్..హైదరాబాద్‌లో మరో ఆఫీస్‌ను లీజుకు తీసుకున్నది. హైటెక్ సిటీలోని అర ఆర్బిట్ సెంటర్‌లో 2.50 లక్షల చదరపు అడుగుల స్థలంలో కొత్తగా కార్యాలయాన్ని తీర్చిదిద్దింది. 4 వేల మంది కూర్చోవడానికి వీలుండే విధంగా నాలుగు అంతస్తుల భవనంలో ఈ ఆఫీస్ స్థలాన్ని కార్పొరేట్ సంస్థలకు నచ్చే విధంగా డిజైన్ చేసినట్టు కంపెనీ సీఈవో సుందరి పాటిబండ్ల తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న సెంటర్ల సంఖ్య 17కి చేరుకున్నట్లు చెప్పారు. 2017లో తన తొలి సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించిన విషయం




తెలిసిందే. ఈ నూతన సెంటర్ అందుబాటులోకి రావడంతో అదనంగా 2.50 లక్షల చదరపు అడుగుల చేరినట్లు అయినట్టు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో 10, చెన్నైలో రెండు, బెంగళూరులో రెండు, పుణెలో రెండు, విజయవాడలో సెంటర్లను నెలకొల్పింది. వ్యాపార విస్తరణలో భాగంగా ఈ ఏడాది చివరినాటికి ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, కోల్‌కతా, అహ్మదాబాద్‌లకు విస్తరించాలనుకుంటున్నట్లు.


## ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయం

**ముంబై,**

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.11,052.60 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.8,792.42 కోట్ల కంటే ఇది 25.7 శాతం అధికం. నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 13.4 శాతం ఎగబాకి రూ.18, 678 కోట్లకు చేరుకున్నది. బ్యాంక్‌నకు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం 20 శాతం అధికమై రూ.5,975 కోట్లకు చేరుకున్నాయి. మొండి బకాయిలకోసం బ్యాంక్ నిధు ల కేటాయింపులు రూ.2,257.44 కోట్ల నుంచి రూ.1,049.37 కోట్లకు తగ్గాయి.

# రూ.1.13 లక్షల లాప్‌టాప్‌కు బదులు వాడిన లాప్ టాప్ డెలివరీ.. ఫ్లిప్ కార్ట్ చర్యతో షాక్..!





ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సంస్థలు నిత్యం కస్టమర్లను ఆకట్టుకోవడానికి పండుగలు, ఉత్సవాల సందర్భంగా ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. తాజాగా రిపబ్లిక్ డే సేల్ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ ఆఫర్లను సద్వినియోగం చేసుకుందాం అనుకున్న ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది.సౌరో ముఖర్జీ అనే వ్యక్తి రూ.1.13 లక్షల విలువ గల అసుస్ బ్రాండ్ న్యూ లాప్‌టాప్ కోసం ఆర్డర్ చేశాడు. కానీ, డెలివరీ అయిన తర్వాత ఆశ్చర్యపోవడం ఓపెన్ చేసినప్పుడు సౌరో ముఖర్జీతోపాటు డెలివరీ బాయ్ వంతైంది. ఆర్డర్ చేసిన అసుస్ న్యూ బ్రాండ్ లాప్‌టాప్ ఇవ్వకపోగా, వాడిన లాప్‌టాప్ డెలివరీ చేయడంతో సౌరో ముఖర్జీ షాక్ అయ్యాడు. ఈ అంశాన్ని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)'లో షేర్ చేశాడు. ఇది వైరల్ కావడంతో ఫ్లిప్‌కార్ట్ సపోర్ట్ టీం స్పందించింది. సదరు యూజర్ ఆర్డర్ వివరాలు తెలియజేస్తే సహాయం చేస్తామని పేర్కొంది. ప్రస్తుతం ఫ్రాడ్ జరుగుతున్న నేపథ్యంలో ఫ్లిప్ కార్ట్ డెలివరీ బాయ్ సమక్షంలోనే సౌరో ముఖర్జీ తనకు వచ్చిన డెలివరీ ప్యాక్ తెరిచి చూస్తే అప్పటికే వాడిన లాప్‌టాప్, దుమ్ము కొట్టుకుపోయి ఉన్న లాప్ టాప్ పంపారు. బ్లాక్ కలర్ లాప్‌టాప్ ఆర్డర్ చేస్తే సిల్వర్ కలర్ వచ్చింది. దీనిపై 'ఎక్స్'లో స్పందిస్తూ 'రిపబ్లిక్ డే సేల్ ఆఫర్ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్‌లో నేను న్యూ అసుస్ బ్రాండ్ లాప్ టాప్ ఆర్డర్ చేశారు. కానీ నాకు పాతది వాడిన లాప్ టాప్ పంపారు. ఆన్ లైన్ ప్లాట్ ఫామ్స్‌లో ఆర్డర్ పై విక్రయించే ఉత్పత్తులను ఎప్పటికి నమ్మొద్దు' అని క్యాప్షన్ పెట్టాడు.

# మారుతి, ఆడి తదితర సంస్థల బాటలో టాటా మోటార్స్.. కార్ల ధరలు మరింత పిరం!

దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి కార్ల ధరలు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఎలక్ట్రిక్ కార్లతోపాటు అన్ని రకాల కార్లపై 0.7 శాతం ధరలు పెంచుతున్నట్లు తెలిపింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి కమర్షియల్ వాహనాల ధరలు మూడు శాతం పెంచిన సంగతి తెలిసిందే. ఇన్‌పుట్ కాస్ట్ వ్యయం పెరిగిపోవడంతో కార్ల ధరలు పెంచక తప్పడం లేదని పేర్కొన్నది. ఇంతకుముందు గతేడాది మే ఒకటో తేదీ నుంచి అన్ని కార్ల ధరలు సుమారు 0.6 శాతం పెరిగాయి.కమొడిటీ ధరలు పెరగడంతోపాటు ద్రవ్యోల్బణంతో కాస్ట్ వత్తిళ్లు పెరగడంతో ఈ నెల 16 నుంచి మారుతి సుజుకి అన్ని మోడల్ కార్ల ధరలు 0.45 శాతం పెంచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, హోండా కార్స్ ఇండియా, లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా సైతం ఈ నెలలో తమ కార్ల ధరలు పెంచేశాయి. ఆడి కార్ల ధరలు ఈ నెల ఒకటో తేదీ నుంచి రెండు శాతం పెరిగాయి.ఈవీ కార్లు ఎక్స్‌సీ 40 రీచార్జి, సీ40 రీచార్జీ మినహా అన్ని కార్లపై రెండుశాతం ధరలు పెంచుతున్నట్లు వోల్వో కార్ ఇండియా ప్రకటించింది. ఎక్స్‌సీ40 రీచార్జి ధర రూ.57.90 లక్షలు, సీ40 రీచార్జీ మోడల్ కారు ధర రూ.62.95 లక్షలు పలుకుతున్నది. ఐసీఈ మోడల్ కార్లలో ఎక్స్‌సీ 60 ధర రూ.68.90 లక్షలు, ఎస్90 మోడల్ ధర రూ.68.25 లక్షలు, ఎక్స్‌సీ90 మోడల్ కారు ధర రూ.1,00,89,000 పలుకుతుంది.




## మిడిల్ క్లాస్ బతుకులు ఎప్పటికీ అలాగే ఉండిపోవాల్సిందేనా? సంపన్నులు కావాలంటే ఏం చేయాలి?

సంపన్నులు కావడానికి ఈక్విటీలు దగ్గరి దారులు. మ్యూచువల్ ఫండ్స్ నమ్మకమైన సంపద మార్గాలు. మిడిల్‌క్లాస్ కుటుంబాలు సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించే అవకాశాలు ఇవి. కానీ, అరకొర ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాళ్ల పరిస్థితి ఏమిటి? వాళ్లు పెట్టుబడులు పెట్టొద్దా..? షేర్ మార్కెట్ జోలికి రావొద్దా? ఎస్ఐపీ ఊసెత్తొద్దా? ఆదాయం దండిగా ఉన్నవాళ్లకే అవి పరిమితమా? మరి లేనివాళ్ల సంగతేంటి..'ఎంతచెట్టుకు అంత గాలి!'.. ఈ సూత్రం కుటుంబ ఆర్థిక వ్యవహారాలకూ వర్తిస్తుంది. సరిపడా సంపాదించకుండా, ఆఫ్టర్ టెన్ ఇయర్స్ అనుకుంటూ ఉంటే%ఱా% దశాబ్దాలు గడుస్తున్నా ఆర్థిక పరిస్థితి మారదు. మూరెడు సంపాదనతో బారెడు ఆస్తులు సృష్టిస్తామని అనుకోవడం పొరపాటే! నెలకు వచ్చే రూ.15 వేలల్లో 30 శాతం అంటే రూ.4,500 ఇన్వెస్ట్ చేస్తానంటే.. మిగిలింది కుటుంబానికి ఏ మూలకు సరిపోతుంది.అందుకే, దిగువ మధ్యతరగతి కుటుంబాలు పొదుపుపై దృష్టి సారించాలే కానీ, మదుపు చేస్తామంటే పరిస్థితి మరింత అదుపు తప్పుతుంది. మరి వీరి జీవితాలు అలాగే ఉండిపోవొద్దంటే ఏం చేయాలి? ముందుగా అత్తెసరు ఆదాయం నుంచి బయటపడాలి. రాబడి మార్గాలు పెంచుకోవాలి.

**ఉద్యోగానికి బై..**

ఈ పోటీ ప్రపంచంలో అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. డిగ్రీ పట్టా చేతిలో పట్టుకొని గుమాస్తాగా వెళ్లదీస్తానంటే.. బతుకు జట్కాబండీలా తయారవుతుంది. సంపద సృష్టించాలి. రిస్క్ తీసుకోను.. తక్కువైనా నమ్మకంగా ఖాతాలో పడే జీతం చాలని సర్దిచెప్పుకొంటే.. సంవత్సరాలు గడిచినా బతుకు చిత్రంలో ఏ మార్పూ కనిపించదు. రూ.18 వేలు, రూ.20 వేలు వేతనం ఉన్నవాళ్లు ముందుగా ఆ ఉద్యోగంలోంచి బయటపడాలి. సొంతకాళ్లమీద నిలబడాలి.హైదరాబాద్ లాంటి మహానగరాల్లో టీ కొట్టు పెట్టుకున్నా నెలకు రూ.30వేలు సంపాదనకు గ్యారెంటీ ఉంటుంది. ఫుట్‌పాత్ మీద దోసెలు అమ్ముకునే వ్యక్తి సైతం నెలకు రూ.40 వేల వరకు సంపాదించగలుగుతున్నాడు. ఉద్యోగం వదులుకోవడానికి మనసొప్పకపోతే.. మీ టాలెంట్‌ను గుర్తించి దాని ఆధారంగా ఎంతోకొంత అదనపు సంపద సృష్టించుకోవచ్చు. అవసరాలకు తగ్గట్టుగా ఆదాయం లేదని వాపోవడం కన్నా%ఱా% అందుకు తగ్గట్టుగా ఆర్థిక వనరులు సమకూర్చుకోవడంలోనే తృప్తి ఉంటుంది.

**రాబడి మార్గాలు బోలెడు**

ప్రైవేట్ స్కూల్‌లో టీచర్ అయితే.. సాయంత్రాలు ట్యూషన్ చెప్పుకోవచ్చు. సంగీతంలో పరిజ్ఞానం ఉంటే.. మ్యూజిక్ స్కూల్ నడపొచ్చు. వంటల్లో ఆరితేరిన వారైతే పొడులు, పచ్చళ్లు అమ్మి సొమ్ము చేసుకోవచ్చు. మీ ప్రత్యేకత ఏమిటో తెలుసుకొని.. దాని ద్వారా కూడా ఆదాయం ఆర్జించినప్పుడే ఒక మెట్టు పైకి ఎదుగుతాం. అంతేకానీ, వచ్చే ఇరవై వేలల్లో నాలుగు వేలు ఎస్ఐపీ కడతానంటే.. ఈ పదహారు వేలతో మీ ఇల్లు గడవడం దుర్భరం అవుతుంది. తినే తిండి, కట్టుకునే బట్ట, పిల్లల చదువు ఇలా అన్ని విషయాల్లోనూ కాంప్రమైజ్ కావాల్సి వస్తుంది.

**ఉత్సాహమే పెట్టుబడి..**

ఒక ముప్పయ్యేండ్ల వ్యక్తి గృహ నిర్మాణ కూలీగా పనిచేస్తున్నాడు. అతని రోజువారీ ఆదాయం రూ.900. నెలకు రూ.21 వేల వరకు వస్తుంది. అతని భార్య కుట్టుమిషన్ కుడుతుంది. ఆమెకు నెలకు రూ.4వేలు వస్తాయి. జాగ్రత్తగా పొదుపు చేస్తూ ఓ లక్షన్నర కూడబెట్టారు. ఈ పాతికవేలల్లో రూ.5వేలు ఎస్ఐపీ చేశాడనే అనుకుందాం. ఇరవై ఏండ్ల తర్వాత అతనికి 11.50 లక్షలు చేతికొస్తాయి. అయితే.. పదేండ్ల తర్వాత 40 ఏండ్లకు వచ్చే ఆ వ్యక్తి, ఇప్పుడున్నంత ఉత్సాహంగా పనిచేయకపోవచ్చు.పిల్లలు పెరుగుతారు. ఖర్చులూ అధికమవుతాయి. అప్పుడు ఆదాయం సరిపోకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎలా మదుపు చేయగలడు. కూడబెట్టిన లక్షన్నరకు, ఓ ప్రైవేట్ చిట్ ద్వారా రెండు లక్షలు జతచేసి.. గృహ నిర్మాణ సామగ్రి తీసుకోవచ్చు.

# తెలంగాణ కేసరి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,ప్రజలను చైతన్యం చేసేది పత్రికలేనని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ కేసరి దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేయాలని,ప్రజల సమస్యలు వెలికితీసి,పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్,వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుత్త నర్సిరెడ్డి,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి,పూస బాలకిషన్,గోదాసు శిరీష,మదూరి జ్యోతిరామచందర్ రావు,పూస బాలమణి బాలనర్సయ్య,ఎండి రేహన్,వనం హర్షినిచంద్రశేఖర్ , బత్తుల కృష్ణ,ఎండి జమీరుద్దీన్,ఎండి అక్రమ్,ఎర్ర శేఖర్, పాల్గొన్నారు.

# ఎన్నికలపై అవగాహన ఉండాలి ...కలెక్టర్ హరిచందన దాసరి





నల్గొండ, అక్షిత ప్రతినిధి :

రానున్న పార్లమెంటు సాధారణ ఎన్నికల సందర్భంగా నిర్వహించనున్న విధులపై సెక్టార్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగియుండాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎ.ఆర్.ఓలు, సెక్టార్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తహశీల్లార్లకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పనతో పాటు సెక్టార్ రూట్ మ్యాప్ రూపొందించాలని అన్నారు.సెక్టార్ అధికారులు సంబంధిత సెక్టార్ పోలీస్ అధికారులతో చర్చించి వల్నరేబుల్ ప్రాంతాల వ్యక్తుల మ్యాపింగ్ తయారుచేసి నిర్ణీత ప్రొఫార్మలో సంబందిత ఏ.ఆర్.ఓలకు పంపించాలని కోరారు. పార్లమెంట్ సాధారణ ఎన్నికల ముందు ఎన్నికల సందర్భంగా, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులను భాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. వల్నరేబుల్ ప్రాంతాలు, వ్యక్తుల గురించి మ్యాపింగ్ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శాకలు పాటించాలని సూచించారు. వల్నరేబుల్ మ్యాపింగ్ ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించి ఎన్నికల సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు ఏర్పాటు, వెబ్ కాస్టింగ్, మైక్రో ఆబ్జర్వర్లు, వీడియోగ్రఫీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ సందర్భంగా కూడ తరచూ వల్నరేబుల్ ప్రాంతాలను తనఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ శాతం పరిశీలించి, ఓటింగ్ ఎక్కడైనా ఓటు వేయలేని పరిస్థితి ఉంటే అవసరమైతే తగిన భద్రత కల్పించి స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ.వి. ఎంల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మాస్టర్ ట్రైనర్ పరమేశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్టార్ అధికారులకు శిక్షణా నిర్వహించి సందేహాలు నివృత్తి చేసారు.ఈ సమావేశం లో ఏ.అర్. ఓ.లుజె.శ్రీనివాస్, (అదనపు కలెక్టర్ (రెవెన్యూ))ఏ.అర్. ఓ.లు.(ఆర్.డి.ఆర్.లు)రవి,శ్రీనివాస్,చెన్నయ్య,జగదీశ్వర్ రెడ్డి,కృష్ణయ్య,సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయశ్రీ కుటుంబానికి ఆసరా ...సీడిపిఓ మమత



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టర్ సాల్వెంట్ ఆయిల్ సమీప వాడలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న విజయశ్రీ 20న మరణించారు. కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ బ్రేన్ డెడ్ అయి చికిత్సకు నోచుకోకుండా మరణించారు.జిఓ నెంబర్ 11 ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి దహన సంస్కారాలకు గాను రూ.20,000ల చెక్కును ఆ టీచర్ యొక్క భర్త అయినా చకిలం శ్రీనివాసరావుకు అర్బన్ సిడిపిఓ ఆర్.మమత అందించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాములు, సూపర్వైజర్లు వి.సుశీల, రాధిక, అంగన్వాడీ టీచర్లు కవిత, సునీత, బొందు పార్వతి, సుజిత, శారద, రాణి, రాధ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ గోవా మద్యం 34 బాటిల్లు పట్టివేత... ఇద్దరిపై కేసు నమోదు..సిఐ మహేశ్వర్ రెడ్డి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



గోవా రాష్ట్రం నుండి అక్రమంగా రవాణా చేసి ఇంట్లో నిలువ చేసిన 34 బాటిళ్ళ మద్యాన్ని సోమవారం స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సీఐ ఎల్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో నిందితుల వివరాలు తెలుపుతూ మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన గౌరు శివ నాగేందర్, గుండా దేవేందర్ లు గోవా నుండి వివిధ రకాల బ్రాండ్ల 34 (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్)మద్యం బాటిల్లను తీసుకువచ్చి ఇంట్లో నిలువ చేయడంతో సమాచారం అందుకున్న ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి మద్యం సీసాలను, నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐలు డి.రామకృష్ణ, ఎస్కె పర్వీన్, వై.లావణ్య సిబ్బంది ఉన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ సిడిపిఓ ఆర్.మమత ఆధ్వర్యంలో పట్టణంలోని తాళ్లగడ్డ, షాబునగర్ ప్రాథామిక పాఠశాలలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం 35 మంది బాలిక కు ఇండోర్ ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. 35 మంది బాలికలకు పెన్నులు బహుకరించారు. కార్యక్రమంలో స్కూల్ హెఎమ్ ఎం.సారయ్య, సూపర్వైజర్ పి.రేవతి, అంగన్వాడీ టీచర్లు షమీం సుల్తాన, పద్మ, నాగలక్ష్మి, నసీమా పాల్గొన్నారు.



# ఈ భూమ్మీద నా అంత అదృష్టవంతుడు లేడు

## రామ్‌లల్లా విగ్రహ శిల్పి అరుణ్‌యోగిరాజ్

అయోధ్య, అక్షిత ప్రతినిధి :

ఈ భూమ్మీద తన కంటే అదృష్టవంతులు ఎవరూలేరని రామ్‌లల్లా విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుతీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబ సభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడికోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలినవాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

# దేశచరిత్రలో సువర్ణాధ్యాయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

అయోధ్య,అక్షిత ప్రతినిధి :

చారిత్రక నగరం అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఔన్నత్యాన్ని పునరుజ్జీవింపజేసే ఈ వేడుకకు సాక్ష్యంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం 'ఎక్స్'లో ఓ సందేశాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్‌ఖడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన వేడుకకు మార్గనిర్దేశర చేసిన గురువులు, సాధువులు, మహనీయుల సమక్షంలో 11 రోజుల కఠిన అనుష్ఠానంతో ఆయన పవిత్రమైన ఆచారాలను పాటించారని గుర్తు చేశారు. జనవరి 22వ తేదీ మన నాగరికత పథంలో గొప్ప రోజుగా నిలిచి పోతుందన్నారు. ఈ సందర్భంగా జీవితంలోకి జ్ఞానోదయం, శాంతి, సామరస్యం, సదాచారాన్ని తీసుకురావడానికి శ్రీరాముడి క్షమాగుణం, శౌర్యం, చిత్తశుద్ధి, వినయం, శ్రద్ధ, కరుణ అనే విలువలను పెంపొందించుకునేందుకు సంకల్పిద్దామని పిలుపునిచ్చారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని నరేంద్ర మోదీ ఈరోజు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామిజీలు ఏడు వేల మంది పాల్గొననున్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. బహుళ అంచెల భద్రత కోసం వేల మంది పోలీసులను మోహరించింది.

# అయోధ్యతో పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం

## ఆనాటి కరసేవలో ముందుండి నడిచిన మహానుభావుడు

విజయవాడ,

అయోధ్యలో ఇప్పుడు నభూతో అన్నరీతిలో జరుగుతున్న రాంలల్లా ప్రతిష్ఠాపనకు, కృష్ణా జిల్లా పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం వున్న వాస్తవం చాలా మందికి తెలియక పోవచ్చు. పెదముక్తేవి శ్రీశ్రీశ్రీ సీతారామ యతీంద్రులకు శ్రీ లక్ష్మణ యతీంద్రులు పిత్రుపాదులు... బాబ్రీ మసీదు విధ్వంసం నేపథ్యంలో 1992, డిసెంబర్ 6న బాలరాముడి విగ్రహాన్ని ప్రస్తుతం ప్రతిష్ఠ జరుగుతున్న స్థలంలో స్థాపించిన ఘనత లక్ష్మణుల వారిదే. ఆనాటి కరసేవలో పాల్గొని మార్గదర్శనం చేసిన ప్రముఖ అగ్రశ్రేణి కరసేవకులు వారు. ఉత్తుంగ తరంగంలా ఎగిసిన నాటి కరసేవా ఉద్యమంలో వయసును సైతం లెక్కచేయకుండా పాల్గొని, ఆ క్రమంలోనే ఆరోగ్యం క్షీణించి పరమపదం చేరుకున్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మరొక్కసారి మనకోసం, మనదైన అయోధ్యానగరిలో ఆవిర్భవించబోతున్న ఈ పవిత్ర సమయంలో ఆయన మనమధ్య ఇవాళ భౌతికంగా లేకపోవచ్చు.కాని పరమపదం నుండి వారు ఈ దివ్యమైన, అద్వితీయమైన రామప్రతిష్ఠా ఘట్టాన్ని వారు ఆనందాతిశయంతో, పారవశ్యంతో తిలకిస్తూ వుండివుంటారు..! శ్రీశ్రీ లక్ష్మణయతీంద్రులవంటి అసంఖ్యాక కరసేవకుల స్వప్న సాఫల్యానికి గుర్తుగా ఇవాళ అయోధ్యలో భవ్య రామమందిరం వెలుస్తోంది. ఈ శుభ సమయంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతీంద్రులను స్మరించుకోవడం చాలా ఆనందంగానూ, ఉద్వేగంగానూ వుంటుంది.

# అయోధ్య కార్యక్రమానికి దూరంగా అద్వానీ

అయోధ్య,

అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ హాజరుకాలేదు. అయోధ్య రామమందిర పోరాటంలో ఆయన రథసారథిగా నిలిచారు. అయితే అయోధ్యలో విపరీతమైన చలి గాలుల కారణంగా ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రాణ ప్రతిష్ఠకు హాజరుకాలేదని తెలుస్తోంది. ఆయనతోపాటు బీజేపీకి చెందిన మరో సీనియర్ నేత మనోహర్ జోషి కూడా ఈ కార్యక్రమానికి రాలేదు. 'వాతావరణం చల్లగా ఉండటంతో ఇరువురు నేతల వయసును పరిగణలోకి తీసుకుని అయోధ్యకు రావొద్దని సూచించాం. దీనికి వారు అంగీకరించారు' అని రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో తెలిపారు. అయితే ఇద్దరు నేతలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని వీహెచ్‌పీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. అప్పటి నుంచి వీరి రాకపై సందిగ్ధం ఏర్పడింది. చలి గాలుల ప్రభావంతో అద్వానీ, జోషిలు అయోధ్యకు రావడం శ్రేయస్కరం కాదని వైద్యులు చెప్పడంతో ఇరువురు నేతలు సోమవారం జరిగిన కార్యక్రమానికి రాలేకపోయారు. 2023 డిసెంబర్‌లో రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలను వీహెచ్‌పీ ఆహ్వానించింది.

# శ్రీరామప్రాణప్రతిష్ట సమయం స్పైస్‌జెట్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ,

అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ప్రత్యేక సేల్‌ను ప్రారంభించింది. అందులో భాగంగా కనిష్ఠంగా రూ.1,622 నుంచే టికెట్ల ధరలు ప్రారంభమవుతున్నట్లు తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలన్నింటికీ (వన్-వే) ఈ సేల్ వర్తిస్తుందని పేర్కొంది. స్పైస్‌మ్యాక్స్, యూఫస్ట్ వంటి యాడ్-ఆన్‌లు సహా సీట్ల ఎంపిక ఛార్జీలపై అదనంగా 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ఈ సేల్‌లో భాగంగా టికెట్ బుక్ చేసుకున్నవారు విమానం బయలుదేరడానికి 96 గంటల ముందు వరకు ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. జనవరి 22 నుంచి 28 మధ్య బుక్ చేసుకునే టికెట్లకు మాత్రమే ఈ ఆఫర్ వస్తుంది. జనవరి 22 నుంచి 2024 సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణించాల్సి ఉంటుంది. ముంబయి-గోవా, దిల్లీ-జైపుర్, గువాహటి-బాగ్‌డోగ్రా వంటి ప్రముఖ మార్గాల్లో కనిష్ఠ ధర అయిన రూ.1,622 వర్తించనుంది. అయోధ్యకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చడంలో భాగంగా స్పైస్‌జెట్ (÷ఔతిఇ।ఏ।బి) ఇప్పటికే వివిధ నగరాల నుంచి ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక విమానాలను ప్రారంభించనుంది. ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని వేడుకకు హాజరవుతున్న వారి కోసం ఆదివారం ప్రత్యేక విమానాన్ని నడిపింది. ఎం-సైట్, మొబైల్, యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్లు, ప్రత్యేక ట్రావెల్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకున్న అన్ని టికెట్లపై ఈ ఆఫర్ వర్తిస్తుంది.

# రాహుల్ యాత్రపై దాడులు దారుణం నిరసలనకు ఎపి పిసిసి చీఫ్ షర్మిల పిలుపు

అమరావతి,

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న భారత్ న్యాయ జోడో యాత్రపై అసోంలో జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. అసోంలో అప్రతిహతంగా సాగిపోతున్న భారత్ న్యాయ జోడో యాత్రపై అతివాద బీజేపీ గూండాల దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో నిరాటంకంగా సాగిపోతున్న యాత్ర కోట్ల ప్రజల హృదాయాలను కలుపుతూ, వారిని చైనత్య పరుస్తూ దూసుకుపోవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని ఆమె ఎద్దేవా చేశారు. అందుకే హేమంత్ బిస్వా అవినీతి, నిరంకుశ పాలనలో గత కొన్ని రోజులలుగా ఇటువంటి నీచ దుశ్చర్యలకు, కుట్రలకు బీజేపీ పదే పదే పాల్పడుతోందని ఆరోపించారు. ఈ తరహా చర్యలకు స్వస్తి పలకాలని ఆమె సూచించారు. రాహుల్ గాంధీ యాత్రపై చేసిన దాడికి నిరసన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం రాష్ట్ర; జిల్లా కేంద్రాల్లోని మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద భైఠాయించి మౌన దీక్షలు చేపట్టాలని షర్మిల పిలుపునిచ్చారు. ఈ సిగ్గుమాలిన చర్యలకు నిరసనలతో తగిన బుద్ధి చెప్పాలని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోపాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ జోడో యాత్రతో బీజేపీ అగ్ర నాయకులకు నిద్ర కరువైందనడానికి ఈ తరహా దాడులే నిదర్శనమని షర్మిల పేర్కొన్నారు. సిగ్గుమాలిన రెచ్చగొట్టే చర్యలను పురికొల్పడంలో ఆశ్చర్యం లేదని, దేశం ఐక్యత, ప్రజా శ్రేయస్సు కోసం చేసే ఈ పోరాటం బెదిరింపులకు లొంగదని షర్మిల స్పష్టం చేశారు. ఈ సిగ్గుమాలిన దాడులు తమ ధైర్యాన్ని, స్ఫూర్తిని దెబ్బతీయలేవని షర్మిల ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. అగ్ర నాయకుడు చేస్తున్న పాదయాత్రపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే షర్మిల స్పందించిన తీరు పట్ల ఆ పార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇదే అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో ముందుకు వెళితే బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అవతరించడం ఖాయంగా పార్టీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. షర్మిల నోటి నుంచి వస్తున్న పదునైన విమర్శలు పార్టీకి మైలేజ్‌ను తీసుకువస్తాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేయాలి... కొడారి వెంకటేష్.

చైర్మన్ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భారతదేశం, జనవరి 26న జాతీయ పండుగగా జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేయాలని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుమారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి భారత రాజ్యాంగం ను రచించి మనకు అందజేశారని , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో తప్పనిసరిగా అన్ని ప్రభుత్వ/ ప్రైవేటు సంస్థల్లో గణతంత్ర దినోత్సవం రోజున తప్పనిసరిగా ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు (సర్కులర్) జారీచేయాలని ఆయన కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోతరాజు శేఖర్, బీరం రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# నాట్య ప్రదర్శన లో ప్రశంసా పత్రం పొందిన రేగళ్ల లాస్య



**అక్షిత /ఖమ్మం బ్యూరో :**

శ్రీశైలం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవస్థానం నందు కళ సాంస్కృతిక ఆరోగ్య వేదికగా నాట్య ప్రదర్శన చేయుటకు పలు రాష్ట్రాల నుండి వచ్చిన చిన్నారులు, ఇందులో భాగంగా లలిత అకాడమి పేరిణి నాట్యం వీరు నాయక్ మాస్టారు ఆధ్వర్యంలో చక్కటి నాట్య ప్రదర్శన చేశారు ఇందులో ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపుడి గ్రామనికి చెందిన రేగెళ్ల వెంకటేశ్వరావు - కృష్ణకుమారి ల కుమార్తె అయిన చిరంజీవి రేగళ్ల లాస్య (గూగుల్ కిడ్స్ స్కూల్ నందు 5వ తరగతి చదువుతున్నది). చక్కటి ప్రదర్శన ఇచ్చి అందరి మనస్సును ఆకట్టుకుంది. ఈ చిన్నారి గతంలో చాలా నాట్య ప్రదర్శన లో పాల్గొని ప్రశంశ పత్రాలు, షీల్డ్స్ అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా చిన్నారిని కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...!


## - జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య ...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





సోమవారం నాడు, ప్రజావాణి లో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, వీ. సుహాసిని లతో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 44 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రామవరం గ్రామం, కొడకండ్ల మండలానికి చెందిన ఇ. అజయ్ కుమార్ కుటుంబానికి చెందిన లేబర్ డిపార్ట్మెంట్ కు సంబందించిన డెత్ ఇన్స్ రెన్సు కొరకు దరఖస్తు చేసుకున్నారు.కొత్తపల్లి గ్రామం, స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన కె. రేణుక నిరుపేదను అయినందున అర్హత మేరకు డబుల్ బెడ్ రూమ్ మంజూరుకు దరఖాస్తు చేసియున్నారు. కడవెండి గ్రామం, దేవరుప్పల మండలానికి చెందిన ఆర్. సోమయ్య ధరణి పోర్టల్‌లో తమ సమస్యను పరిష్కరించాలని ఆర్జీ ద్వారా కోరారు. లింగాల ఘనపూరం గ్రామానికి చెందిన కె. మల్లారెడ్డి సదరన్ సర్టిఫికెట్ , ఫించన్ ఇప్పించటకు వినపత్రం సమర్పించనైనది. గౌడవరం గ్రామం, నర్మెట మండలానికి చెందిన జె. వెంకటేష్ తమ భూమికి సంబందిన సమస్యను పరిష్కరించాలని దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్‌డిఓ మొగులప్ప , సిపిఓ యస్‌కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# రామన్నపేట ఏరియా ఆసుపత్రి లో విజిలెన్స్ తనిఖీలు

ఆస్పత్రిలో శానిటేషన్ నిర్వహణపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ

సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఫిర్యాదు

సిబ్బంది జీతాల్లో కోతకు పాల్పడుతున్న కాంట్రాక్టర్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో సోమవారం శానిటేషన్ నిర్వహణపై జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ నిర్వహించారు. సిబ్బంది జీతభత్యాలు ఈఎస్ఐ ఈపీఎఫ్ చెల్లింపులపై రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి12,900 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 10000 రూపాయల మాత్రమే చెల్లిస్తున్నారని సిబ్బంది అధికారులకు తెలిపారు. ఈఎస్ఐ ఈపీఎఫ్ పేరిట 2000 చెల్లింపు చేయాల్సి ఉండగా 1567 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తనిఖీల్లో వెలువడ్డాయి. సదరు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఈ తనిఖీల్లో తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ఇంద్ర, ఎస్ కె.గౌస్, నర్సింహారెడ్డి,ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరన్న పాల్గొన్నారు.

# నర్మెట బాలికల గురుకుల పాఠశాల కళాశాలను చేర్యాలకు తరలించడం ఆపివేయాలి

- పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కవిత, నైట్ వాచ్ ఉమెన్ ఈశ్వరి లను బదిలీ చేయాలి



**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా నర్మెట బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను చేర్యాలకు తరలించడం ఆపివేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు జనగామ కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం జనగామ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నర్మెట్ట గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రిన్సిపాల్ కవిత పై స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రస్తుత కళాశాలలో అరకొర వసతులతో కొనసాగుతున్న దని తెలిపారు. గత ఆరు మాసాల నుండి మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. ప్రిన్సిపాల్ సరిగా పాఠశాలకు హాజరు కాకపోవడం రాత్రులు ఉండటం లేదన్నారు.అలాగే పిల్లల తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ దురుసుగా అసభ్య, పదజాలంతో దూషించడం ఎవరిని లెక్క చేయడం లేదన్నారు. అలాగే ఇప్పుడు తరలించబోయే చేర్యాల భవనంలో కనీసమైన మౌలిక వసతులు లేనే లేవన్నారు. నైటు వాచ్ ఉమెన్ ఈశ్వరి తల్లిదండ్రుల పట్ల దురుసుగా వివరిస్తుందన్నారు. వెంటనే ఆమెను బదిలీ చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఫార్మర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులు డి సి ఓ ఆర్ సి ఓ గార్లను పిలిచి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆ సమావేశానికి నేను స్వయంగా హాజరవుతానన్నారు.వచ్చి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మరియు అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్ ఎంపీటీసీ భాస్కర్, గట్టగాళ్ల సురేష్ చేరుపల్లి కుమార్, బాలస్వామి,ఓరుగంటి నరేష్,, తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కల్పన, కుమార్,అర్చన తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో న్యాయ యాత్ర పై బీజేపీ గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలి : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి

భారత్ జోడో న్యాయ యాత్ర పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:ఏఐసీసీ అగ్రనేత మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జొడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన తో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారు. బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి అన్నారు సోమవారం రాహుల్ గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడి, ఈ దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో.మాజీమంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపుమేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మహాత్మగాంధీ విగ్రహం వరకు క్రొవ్వత్తుల.ప్రదర్శననిర్వహించారు.ఈకార్యక్రమంలో సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్ జిల్లా,పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కళాకారులకు డప్పులు అందజేసిన ఎమ్మెల్యే




**అక్షిత చిట్యాల:**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందానికి చెందిన డప్పు కళాకారులకు సోమవారం నకిరేకల్ శాసన సభ్యుడు వేముల వీరేశ%శీ% డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పే కళాకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరకు సైదులు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, కాంగ్రెస్ మండల నాయకులు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, చెరకు యాదమ్మ, మేడబొయిన శ్రీనివాస్, గంగాపుర%శీ% వెంకన్న, చెరకు శంకర్, కురుపటి యాదయ్య, కోరబోయిన వాణి, మేడి మణెమ, కురుపటి రాధిక, జనపాల అ%శీ%డాలు తదితరులు పాల్గొన్నారు..

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దర్శించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఆలయానికి చేరుకుని గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు అశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆడబిడ్డలకు 'కల్యాణ లక్ష్మి' ఒక వరం

రామన్నపేట లో ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటన

- కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట మండలంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటించారు. మండలంలో వివిధ శుభకార్యాలకు హాజరైయ్యారు. అనంతరం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో 37 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా
CINEMA



# బడ్జెట్ వెయ్యి కోట్లా?

'ఆర్ఆర్ఆర్' సినిమాతో అగ్ర దర్శకుడు రాజమౌళి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మహేష్‌బాబుతో రాజమౌళి తెరకెక్కించబోతున్న పాన్ వరల్డ్ సినిమా విశేషాల గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు తొలి పాన్ ఇండియా చిత్రమిదే కావడం ఆయన అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తయిందని రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రపంచాన్ని చుట్టి వచ్చే ఓ సాహస వీరుడి కథగా ఈ సినిమాను తెరకక్కించబోతున్నారని సమాచారం. జంగిల్ అడ్వెంచరస్ మూవీగా హాలీవుడ్ స్థాయి హంగులతో తీర్చిదిద్దబోతున్నారని , ఈ సినిమాకు దాదాపు 1000కోట్ల బడ్జెట్ అవుతుందని అంచనా వేసినట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కెఎల్ నారాయణ నిర్మించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా నిర్మాణంలో మరికొందరు భాగస్వాములయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఓ దిగ్గజ ఓటీటీ సంస్థ కూడా ఈ సినిమా ప్రొడక్షన్‌లో పాలుపంచుకోవాలనే ఆలోచనతో ఉందట. అయితే ఈ వార్తలన్నీ సోషల్ మీడియా వేదికగా ప్రచారంలో ఉన్నవేనని, వీటిలో వాస్తవమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాకు సంబంధించిన వివరాలను దర్శకుడు రాజమౌళి త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.





# ఆ విషయంలో ఒత్తిడికి లోనవడం ఇష్టంలేదు

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'కంగువా'. శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ డ్రామా ఇది. దిశా పఠానీ కథానాయిక. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా విడుదల గురించి నిర్మాత ధనుంజయన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇది మా డ్రీమ్ ప్రాజెక్ట్. సినిమా పూర్తి కాక ముందే రిలీజ్ డేట్ ప్రకటించి ఒత్తిడికి గురికావడం మాకు ఇష్టంలేదు. ఇది అంతర్జాతీయ ప్రాజెక్ట్. 3డీ, సీజీ వర్క్‌కు చాలా సమయం పట్టొచ్చు. ఈ కారణంగానే రిలీజ్ డేట్‌ను మేమింకా నిర్ణయించలేదు. సూర్య పార్ట్ చిత్రీకరణ పూర్తిచేశాం. బాబీ దేవోల్‌పై షూట్ చేయాల్సినవి, మరికొంత ప్యాచ్ వర్క్ మిగిలి ఉంది. 10 భాషల్లో థియేటర్ రిలీజ్ చేయనున్నాం. ఓటీటీ వెర్షన్ విదేశీ విదేశీ భాషల్లోనూ విడుదల చేస్తాం. ప్రస్తుతం మా దృష్టి పోస్ట్ ప్రొడక్షన్‌పై ఉంది' అన్నారు. కంగ అనే పరాక్రముడి కథతో 'కంగువా' రూపుదిద్దుకుంటున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపిస్తారని తెలిసింది.



# రక్షణ వ్యవస్థ ఉందని మర్చిపోవద్దు

'అమ్మాయిలైనా, అబ్బాయిలైనా మీ అనుమతి లేకుండా ఫొటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి ఎక్కడైనా అశ్లీలంగా ఉపయోగిస్తే అది తప్పు. అయితే, మీకు అండగా ఓ రక్షణ వ్యవస్థ ఉందని మర్చిపోవద్దు. వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్య తీసుకోబడుతుందని నేను చెప్పగలను' అంటూ సినీ నటి రష్మిక మందన్నా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 'బాధ్యులను అరెస్టు చేసినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదలు. నాకు మద్దతుగా నిలిచి, ప్రేమను పంచిన, రక్షించిన సమాజానికి కృతజ్ఞతలు' అంటూ డీసీపీ ఐఎఫ్ఎస్ఓకు ట్యాగ్ చేశారు. ఇందుకు ఢిల్లీ పోలీసులు స్పందించిస్తూ.. 'ఈ కేసును త్వరగా పరిష్కరించినందుకు సంతోషిస్తున్నాం. ఇలాంటి నేరాలకు వ్యతిరేకంగా గళం విప్పడానికి మహిళలను ప్రోత్సహించేలా మా చర్య ఉందని భావిస్తున్నాం. ఎప్పటికీ శాంతి, సేవ, న్యాయం అనే మా నినాదానికి మేము కట్టుబడి ఉన్నాం' అంటూ రీ పోస్టు చేశారు. తన డీప్‌ఫేక్ వీడియోకు సంబంధించి ఇన్నాండ్ల తర్వాత రష్మిక ట్విటర్ (ఎక్స్) వేదికగా పోస్టు చేయడంతో ఆమె అభిమానులు పండగ చేసుకుంటున్నారు. వీడియోలు, పోస్టులు, మీమ్స్ రూపంలో ఆమెకు అండగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చారు. కాగా, రష్మిక ట్వీట్‌కు లక్షల్లో వ్యూస్ రాగా, వేలల్లో కామెంట్లు వస్తున్నాయి.



# రవితేజతో జోడీగా

'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రం ద్వారా కన్నడంలో మంచి గుర్తింపును సంపాదించుకుంది రుక్మిణి వసంత్. తెలుగులో ఈ చిత్రం 'సప్తసాగరాలు దాటి' పేరుతో విడుదలైన ఆదరణ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రుక్మిణి అందంతో పాటు తనదైన అభినయంతో మెప్పించింది. ప్రస్తుతం ఈ భామకు కన్నడ ఇండస్ట్రీలో భారీ అవకాశాలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ భామ తెలుగులో రవితేజ సరసన నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. యువ దర్శకుడు అనుదీప్ కేవీతో రవితేజ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని తెలిసింది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రకటన వెలువడుతుందని అంటున్నారు. ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌ను నాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. కామెడీ యాక్షన్ ఎంటర్‌రైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. ఈ సినిమాతో పాటు విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పై థ్రిల్లర్ చిత్రంలో కూడా నాయికగా రుక్మిణి వసంత్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

# అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పోచమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం



జనగామ, అక్షిత ప్రతినిధి:

అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవ కార్యక్రమం జరుగుతున్న సందర్బంగా జనగాలో పోచమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అయోధ్యలో రామ మందిరం నిర్మించడం ఇదొక చరిత్ర ఆత్మకమైన విషయమని శ్రీరామచంద్రమూర్తి దీవెనలు ఎల్లవేళల అందరిపై ఉండాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండ పద్మ యాదగిరి రెడ్డి , గుడి పెద్దలు కొల్లూరు లక్ష్మయ్య, ఆంజనేయులు, అధ్యక్షులు నిడిగొండ కకృష్ణ,,ర్యవర్గ సభ్యులు పాల బిందెల ఆంజనేయులు, శ్రీను, శేఖర్, గోపి, రాములు, రమేష్, వెంకట నరసయ్య, కేశవులు, కూరగాయల లింగయ్య,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు



అక్షిత చిట్యాల:

చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి%శీ%చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చిట్యాల శివారులోని జాయ్ ఫుల్ ఫుడ్ కోర్టులో ఉన్న మిలిటరీ రాజన్న హోటల్ గ్రానియోస్ నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు..

# హిందువులంతా రాముని బాటలో నడవాలి

అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట హిందువులకు అద్భుత ఘట్టం.

జనగామ ,అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నగారం గ్రామంలో అయోధ్య రామ మందిరంహిందువులంతా గర్వంగా చెప్పుకునేలా శ్రీరామచంద్రుడి ప్రాణ ప్రతిష్ట జరగడం హిందువులకు ఒక అద్భుత ఘట్టమని పూజారి జంగిలిఆంజనేయులు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొల్ల నర్సిరెడ్డి, అన్నారురామ జన్మభూమి అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజారులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించిన భక్తులు కొల్ల వెంకట్ రెడ్డి, దంపతులు, కొల్ల కృష్ణ కుమార్ రెడ్డి దంపతులు, కొల్ల నర్సిరెడ్డి దంపతులు, కొల్ల మహిపాల్ రెడ్డి దంపతులు, జంగిలి బిక్షపతి దంపతులు, నవ్య నర్సిరెడ్డి దంపతులు, రా పెల్లి చక్రపాణి దంపతులు,ఇప్ప రామ్ రెడ్డి దంపతులు, కారోబార్ శ్రీనివాస్ దంపతులు, హోమం నిర్వహించారు,భజన మండలి ఆధ్వర్యంలో స్వామివారి భజన నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రపంచంలోని హిందువుల అంతా గర్వపడే రోజు ఇది అన్నారు. వందల ఏళ్ల నిరీక్షణ అనంతరం ఎన్నో అడ్డంకులు అవంతరాలు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడమే కాకుండా విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయడం మనందరి అదృష్టమన్నారు. ఆదర్శవంతుడైన శ్రీరాముని పాలనలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లారని రామాయణంతోపాటు పుస్తకాల్లో మనం చదువుకున్నామని గుర్తు చేశారు. నాటి రామాయణంలో ఎన్నో గొప్ప విషయాలు భవిష్యత్ తరాలకు అందించారని దాన్ని ఆదర్శంగా చేసుకునే నేడు మన జీవితం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితరాజనర్సయ్య, లక్ష్మాపూర్ సర్పంచ్ నవ్య నర్సిరెడ్డి,ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, కొప్పురపు రాజేంద్రప్రసాద్ రెడ్డి, కొల్ల మహిపాల్ రెడ్డి, కుల వెంకట్ రెడ్డి, కొల్ల కృష్ణ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్



చల్ల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్, శ్రీనివాస్ రెడ్డి, నిడిగొండ సత్తయ్య, పల్లపు రామకృష్ణ, ఎల్లాచంద్రారెడ్డి,జంగిలి స్వామి, సవాదు మల్లారెడ్డి, రాపెల్లి జనార్ధన్, రాపల్లి చక్రపాణి, ఇజ్జగిరి భాస్కర్, కారోబార్ శ్రీనివాస్, డాక్టర్ ఎర్రం రాజు, నల్ల సత్తిరెడ్డి, ఇప్ప శ్రీధర్ రెడ్డి, గౌరారం కనకయ్య, దామెర సురేష్,తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల గుండె చప్పుడు వినేందుకు ప్రజా వాణి







## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర రహదారులు, భవనాలు,సినిమాటో గ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు రాష్ట్ర రహదారులు,భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి కార్యక్రమం లో మంత్రి కోమటి రెడ్డి,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారం చేయాలని అక్కడి కక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి లో కరెంట్ సరఫరా సమస్య లేకుండా విద్యుత్ శాఖ కు నిధులు మంజూరు చేసినట్లు,ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ ని ఆదేశించారు.అంతరాయం లేకుండా ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసి టెండర్ పిలిచి పనులు చేపట్టాలని,నల్గొండ పట్టణం లో కూడా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిజి లో ప్రజల నుండి అందిన వినతులు అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి దరఖాస్తు దారులు రిప్లై పంపాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ప్రజల గుండె చప్పుడు వినే కార్యక్రమం ప్రజా వాణి కార్య క్రమం అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ లో సామాన్యుల సమస్యలు వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులువినతులు స్వీకరిస్తున్నట్లూ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక కోటి 50లక్షలు దరఖాస్తులు స్వీకరించి నట్లు ఆయన తెలిపారు.ప్రజల సమస్యలు పరిష్కారం చూపే ప్రజావాణిలో కలెక్టర్ తో కలిసి పాల్గొనడం జరిగిందని, ఈ కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేయటానికి కట్టు బడి వుందని అన్నారు.ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడు తున్నట్లు,200 యూనిట్ ల ఉచితకరెంట్,పేదలకుఇందిరమ్మ ఇండ్లు,500 రూ.లకు గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అమలు చేస్తామని తెలిపారు .20 కోట్ల రూ.ల తోవద్ద నిరుద్యోగ యువతకు శిక్షణ నందించెలా స్కిల్ డెవలపమెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు, ఈ నెల 26 న శంఖు స్థాపన వేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో సాగు నీటి పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తామని తెలిపారు.జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కి కలెక్టరేట్ వద్ద 10 ఎకరాలు స్థలం లో లే అవుట్,రోడ్లు పూర్తి చేసి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఏ.యం.అర్.పి.ప్రాజెక్ట్ 510 కోట్ల రూ.లతో లైనింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని,350 కోట్ల రూ. లతో డిస్ట్రి బ్యూటరిలు కూడా రిపేర్ లు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఎస్.ఎల్.బి.సి.కెనాల్ పనులు వ్యయం పెరిగినందున ప్రభుత్వ ఆమోదంతో పనులు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై దాడి ఖండిస్తూ ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

ఖమ్మం

ఈ సంధర్బంగా మాజి రాజ్యసభ సభ్యులు వి హనమంతరావు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూఏఐసీసీ అగ్రనేత మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జొడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన తో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారు.బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తూ రాహుల్ గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడి వర్ణించారు.ఈ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం లోని ధర్నా చౌక్ నుండి జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మహ్మద్ జావేద్ నాగండ్ల దీపక్ చౌదరి కార్పొరేటర్లు శ్రేణులతో కలిసి రాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా సేవాదళ్ కిసాన్ మైనారిటీ ఎస్సీ సెల్ అద్యక్షులు కొత్తా సీతారాములు గౌస్ శేఖర్ గౌడ్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ బొడ్డు బొందయ్య రాష్ట్ర ఓబిసి సెల్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు జిల్లా





కాంగ్రెస్ నాయకులు గజ్జెళ్ళి వెంకన్న కొంటెముక్కల నాగేశ్వరరావు ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ జోహారా ముక్తార్ కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు దుద్దుకూరు వేంకటేశ్వర్లు లకావత్ సైదులు నాయక్ మిక్కిలినేని మంజుల పాకాలపాటి విజయనిర్మల గజ్జల లక్ష్మి పల్లెబోయిన భారతిచంద్రం మహమూద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేనిరమేశ్ కూల్ హోమ్ ప్రసాద్ రషీద్ మిక్కిలినేని నరేంద్ర రబ్బానీ నగర నాయకులు అబ్బాస్ భాయ్ శంకర్ బాణాల లక్ష్మణ్ కాళంగి కనకరాజు వాసిం చింతల ఉపేందర్ కిలారి అనిల్ రెహ్మాన్ దోడ్డా ప్రవీణ్ చౌదరి నజీర్ గుర్రం రాకేష్ మందపల్లి నాగమణి కొత్తపల్లి పుష్ప సుజాత స్వరూప నీలవేణి గడ్డం సైదేశ్వర్రావు వెంకటయ్య రియాజ్ ముజాహిద్దిన్ రాముర్తి నాయక్ ఏలూరి రవికుమార్ ధనలక్ష్మి రజీ సంపటం నరసింహారావు బీరెడ్డీ రమేశ్ దోకుపర్తి కిరణ్ సోమేశ్ గుప్తా తదితర నాయకులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి పవన్ గౌడ్ నూతనంగా నియామకం



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

అఖిల భారత గౌడ సంఘము యువజన విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా వట్టిపల్లి పవన్ గౌడ్ నూతనంగా నియామక అయ్యారు ఈ సందర్భంగా హైదరాబాదులో రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినారు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా గౌడ సంఘం నియమ నిబంధనలకు లోబడి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ప్రత్యేక పూజలు

భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:

అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాద్రిలో పలు కార్యక్రమాలతో ప్రజలు పులకించారు. ఈ సందర్భంగా మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. నిత్య కళ్యాణ మండపంలో ఉదయం సీతారాములకు సువర్ణ పుష్పార్చన చేసిన అనంతరం.. సీతారాములను పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. శ్రీ రామ ప్రచార రథంతో శోభాయాత్ర.. సాయంత్రం సుందరకాండ దీపోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో రామాలయం భక్తులతో కిటకిటలాడింది. అయోధ్య రాముడి ప్రతిష్ఠ సందర్భంగా భద్రాద్రిలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు.. శోభాయాత్ర వంటి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# మనోచేతన సేవలు అభినందనీయం

## -జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

చేర్యాల,జనవరి 22 అక్షిత ప్రతినిధి:

మనోచేతన(దివ్యాంగులు)అందిస్తున్న సేవలు అభినందనియమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని మనోచేతన దివ్యాంగులు స్కూల్ విద్యార్థులకు దాత ఇప్ప నిషికాంత్ రెడ్డి సహకారంతో దుస్తులు పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మండల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, మరియు మనో చేతన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 23 జనవరి 2024 పేజీలు : 8



## సమస్యల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి



వార్త 8లో

# ప్రజా హితం.. అక్షిత అక్షరయజ్ఞం

## రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు



వార్త 2లో



# పోలీసు కుటుంబాలకు ఆర్థిక చేయూత

## భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన వెంకటయ్య కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత గ్రూప్ యాక్సిడెంటల్ స్కీమ్ ద్వారా 5 లక్షల ...మిగతా 2లో



## 67వ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు భారతీయ విద్యా భవన్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

వార్త 8లో



## హిందువులంతా ఐక్యంగా ఉండి రాముని బాటలో నడవాలి

వార్త 8లో



# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత

## - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వార్త 3లో

# సామాజిక తనిఖీలను సమన్వయంతో చేపట్టాలి

## ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామపంచాయతీస్థాయి సామాజిక తనిఖీలను సమన్వయంతో నిర్వహించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశం హాలులో గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ సిబ్బందికి సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోషల్ ఆడిట్ కు పంచాయితీ కార్యదర్శులు సహకరించాలని ఆదేశించారు.ప్రతి కార్యదర్శి ఆడిట్ రికార్డులును సిద్దం చేసుకొని సోషల్ ఆడిట్ తనిఖీకి గ్రామాలలో సిద్దంగా వుండాలని ఆదేశించారు.గ్రామపంచాయితీకార్యదర్శులక ు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, సోషల్ ఆడిట్ సిబ్బంధి సమన్వయంతో సోషల్ ఆడిట్ పూర్తిచేయాలని తగు సూచనలు చేశారు. సమావేశంలో ఎస్ఆర్పి గంగరాజు, ఎంపిఓ వీరారెడ్డి, ఇజిఎస్ ఏపిఓ కళావతి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, ఎస్ఏ భరద్వాజ్, డిఆర్పిలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నియంత్రణపై కళాకారుల కళాజాత ప్రదర్శన

వార్త 8లో

# ప్రజా హితం..అక్షిత అక్షర యజ్ఞం









## రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు

**తార్నాక, అక్షిత ప్రతినిధి :**

ఉన్నది ఉన్నట్లు...ఉండదు కనికట్టు తరహా ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగాప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు అన్నారు. సోమవారం హైదరాబాద్ తార్నాకలోని తమ కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను అక్షిత గ్రూప్ ఆఫ్ న్యూస్ పేపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాస్ మాతంగితో కలిసి రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకుసాగుతుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తేప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాల తన జర్నలిజం పయనంలో ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్లుగా వార్తలు రాస్తూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయ పడ్డారు. అక్షిత తెలుగు జాతీయ దినపత్రికను గత పదిహేనేళ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అక్షిత అక్షర శంఖారావం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్ అయిలయ్య, రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ హెచ్ఓడి రజని తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి దుకాణాల యాజమాన్యం ఆధ్వర్యంలో కాషాయం జండాలతో భారీ ర్యాలీలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన మార్వాడి దుకాణాల యాజమాన్యం ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో ర్యాలీలో పాల్గొన్నారు కాషాయం జండాలతో భారీ ర్యాలీలు నిర్వహించారు మండపాల వద్ద శ్రీరాముడు చిత్రపటాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సతీష్ రాజు పురిత్, మహేందర్ ప్రజాపట్, నరసరాంజి, నారాయణ జి, బహుజన్ లాల్ బస్నోయ్, మార్వాడి పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు..





## పోలీసు కుటుంబాలకు ఆర్థిక చేయూత

(మొదటి పేజీ తరువాయి)

రూపాయల చెక్కును ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీసు కార్యాలయం సోమవారం వెంకటయ్య కుటుంబ సభ్యులకు అందించారు.జిల్లా పోలీసు కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దస్తగిరి అనారోగ్యంతో ఇటీవలి మరణించారు. వీరి కుటుంభానికి జిల్లా పోలీసు సంక్షేమం చేయూత పథకం ద్వారా 2 లక్షల చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. చేయూత పథకం, భద్రత గ్రూప్ యాక్సిడెంట్స్ ఇన్స్యూరెన్స్ పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు పోలీసు సమంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర వేడుకల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల,జనవరి 22 అక్షిత ప్రతినిధి:**

అయోధ్య రామ మందిర వేడుకల్లో భాగంగా చేర్యాల మండలం దొమ్మాట గ్రామంలోని శ్రీరాముల వారి ఆలయంలో అయోధ్య రామమందిర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాముల వారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడి పల్లి సుభాషిని సురేందర్, ఎంపీటీసీ ముచ్చంతుల వినోద, వార్డు సభ్యులు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మరియు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం, గజరాజు చందు, చేర్యాల మండల నాయకులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత





### – ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మరింత అభివృద్ధి చెందేందుకు పలు సూచనలు, ప్రతిపాదనలను ఈ బృందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలు తెచ్చే వెల్త్ క్రియేటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టమని, వారు ఎదుర్కుంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. థేమ్స్ నది మాదిరిగా మూసీ నాదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని, దీనితో పాటు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మూసీ నది శుద్ధితో సుందరీకరణ జరిగి, పర్యాటకం అభివృద్ధి చెందుతుందని, మరిన్ని ఫుడ్ కోర్టులు,ఎంటర్టైన్ మెంట్ ఈవెంట్లు జరిగే అవకాశం ఉందని తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ ప్రధాన శక్తి గా మారుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ధరణి పై తగు సూచనలు, సలహాలను అందచేస్తే తాను పరిశీలించడంతో పాటు ధరణిపై ఏర్పాటు చేసిన కమిటీకి అందిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. డబ్బులు కట్టి గత రెండు మూడేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరకాస్తులను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. కాగా, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధి కి పలు సూచనలను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. భవన నిర్మాణ రంగ అభివృద్ధికి 'రేరా' ఏర్పాటయినందున , భవన నిర్మాణ అనుమతులకు ప్రస్తుతం ఉన్న 10 శాతం మార్టగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలని, రాష్ట్రంలో అధికంగా ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని, జీ.ఓ. 50 ను ఎత్తివేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న లక్షలాది ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, తద్వారా పెద్ద ఎత్తున నిర్మాణాలు ప్రారంభమై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టీ.ఎస్.బీ–పాస్ క్రింద వివిధ ప్రాజెక్టులపై సమర్పించిన ధరకాస్తులు రంగారెడ్డి జిల్లాలో గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని, దీనివల్ల ఎన్నో ప్రాజెక్టులు నిలిచి పోయాయన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలలనుండి ఎన్విరాన్ మెంట్ కమిటీ లేదని, వెంటనే ఆ కమిటీని వేయాలని కోరారు. భవన నిర్మాణాలకు తీసుకుంటున్న తాత్కాలిక విధ్యుత్ కనెక్షన్లకు యూనిట్ కు రూ.9 నుండి 14 రూపాయలకు పెంచారని దీనిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన వారిలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధులు మేకా విజయ సాయి,కె. శ్రీధర్ రెడ్డి, కాళీ ప్రసాద్, దశరథ్ రెడ్డి, చలపతి రావు, భూపాల్ రెడ్డి, మారోజు శ్రీధర్ రావు, అశోక్, రామి రెడ్డి వెంకట్ రెడ్డి, కె.కె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈకో మోటార్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాకేంద్రంలో ఎస్.వి.ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకో మోటార్స్ షోరూంను సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఎస్ వివిఎస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రీజన్ బుల్ ఖర్చుతో ఇక్కడికి తీసుకరావడం అభినందనియ ంమన్నారు. పొల్యూషన్ కారణంగా వాతావరణంలో మార్పులు సభవించి ప్రజలు ఇతరత్ర వ్యాధులకు గురికావడం జరుగుతుందన్నారు..ఈ ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా వాతావరణంలో కాలుష్యం ఉండదు.. ఎయిర్ పొల్యూషన్ జరుగదు. .ప్రజలు కూడా మంచి ఆరోగ్యం పొందుతా రని పేర్కొన్నారు..కావున పర్యావరణ రక్షణ లో భాగంగా ప్రజలందరూ ముందుకు వచ్చి పొల్యూషన్ కి ఇబ్బంది కలుగకుండా ఉండే ఎలక్ట్రీక్ వాహనాలను వినియోగించుకో వాలన్నారు..ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన ఈకో యాజమాన్యంకు ఎమ్మెల్యే పల్లా శుభాకాంక్షలు తెలిపారు.



# ఆంజనేయ స్వామి కల్యాణ మహోత్సవం లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కోడంగల్, అక్షిత ప్రతినిధి :**

కోడ%శీ%గల్ మండల కేంద్రం లో నిర్వహించిన శోభ యాత్రలో పాల్గొని అనంతరం అభయ ఆంజనేయ దేవాలయం దగ్గర సీతారాముల కల్యాణ మహోత్సవం లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మండల నాయకులు రామాలయంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు స్వామివారి పాదాల వద్ద స్వర్ణపుష్పాల నుంచి అర్చన చేశారు శ్రీ రామ రథంతో పట్టణములో రథయాత్ర చేపట్టారు వేద మంత్రాలతో మంగళ వాయిదాలు హరిదాసుల కీర్తనలు మధ్య అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు రథయాత్ర కొనసాగింది. శోభయాత్ర సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలతో జెండాలతో ఊరేగింపుతో జైశ్రీరామ్ నినాదలతో కాషాయ జెండాలను ఊరేగించారు. దీంతో పట్టణంలో ని ప్రధాన ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందిస్తాం

### –మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సంక్షేమ పథకాల లబ్ది అర్హులైన లబ్ధిదారులందరికి అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామ పశు వైద్యశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద 57 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 57,06,612 లను అందజేసినట్లు అన్నారు. ఇందులో ఈర్లపూడి గ్రామానికి చెందిన 24 చిమ్మపూడి గ్రామానికి 5 పాపటపల్లి గ్రామానికి 5 ఎం చింతగుర్తి గ్రామానికి 9 కోయచిలక గ్రామానికి 5 రఘునాథపాలెం గ్రామానికి 3 వి. వెంకటాయపాలెం గ్రామానికి 3 వేపకుంట్ల గ్రామానికి 2 మంచుకొండ గ్రామానికి చెందిన ఒక లబ్ధిదారులు వున్నారు. వీరిలో ఎస్సి లు 7 గురు ఎస్టీలు 31 మంది, బిసి/మైనారిటీలు 19 మంది ఉన్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో మిగులు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారిణి విజయకుమారి రఘునాథపాలెం ఎంపిపి గౌరి ఎంపిడివో రామకృష్ణ తహసీల్దార్ ఎల్. విల్సన్ ఈర్లపూడి సర్పంచ్ దేవుసింగ్ ఎంపిటిసి జానకిరామ్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి ముందుంటా..



-అర్హులకు పథకాలు అందేలా చూస్తా

-పార్టీలు మారుతాయి..పథకాలు పేదోళ్లకి అందాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలని చూస్తోంది..

-అన్యాయంగా కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదు..

-నేనొక్కటే చెబుతున్నా..ఎవరూ భయపడవద్దు

-బిఆర్ఎస్ కార్యకర్తలకు దగ్గర ఉండి కాపాడుకుంటా..

-రానున్న రోజుల్లో పార్టీ కోసం మరింత బలమైన శక్తిగా నిలబడుతాం

-మీ అందరి కృషితోనే మంచి మెజారిటీతో గెలిచా

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

ప్రతి పేదొడి ముందు నేనుంటా..అర్హులకు పథకాలు అందించే బాధ్యత నాది..పార్టీలు మారుతూనే ఉంటాయి.. పథకాలు మాత్రం తప్పకుండా పేదోళ్ళకే అందాలి..కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తోంది...నేనొక్కటే చెబుతున్నా..బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలకు మీ అందరికీ నేనున్నా..పార్టీ కూడా అండగా నిలుస్తుంది..ఎవరూ భయపడనవసరం లేదు..రానున్న రోజుల్లో పార్టీ కోసం మరింత బలమైన శక్తిగా నిలబడుతాం..మీ అందరి కృషితోనే మంచి మెజారిటీతో తాను ఎమ్మెల్యేగా గెలిచానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు..సోమవారంతరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొనంతరం ఆలయం పక్కన ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు..గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు.. ఎమ్మెల్యే పల్లా పాయింట్స్..

ఎన్నికల ప్రచారంలో భాగంగా మొట్ట మొదటి సభ ఇక్కడ నుంచి ఆశీర్వాదం తీసుకొని ప్రారంభించాను..

-నాయకులు కార్యకర్తల తీవ్రమైన కృషి..తల్లుల యొక్క ఆశీర్వాదం..ప్రజల మద్దత్తుతో తాను మంచి మెజారిటీతో గెలిచాను..ఏ నియోజకవర్గంలో ఇలా సాధ్యం కాలేదు..

అందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ఏ అవసరం వచ్చినా అన్ని విధాలా అండగా ఉంటాను..

-వచ్చే రెండు వారాల్లో వరంగల్ లో బహిరంగ సభ నిర్వహించుకుంటున్నాం..అందరం కలిసి వెళ్లి విజయవంతం చేద్దాం..

-9న్నర ఏళ్లలో అభివృద్ధి సంక్షేమంలో ముందజలో ఉన్నాం..పథకాలు అందరికి వచ్చాయి..

-తెలంగాణ తెచ్చిన వీరులు బిఆర్ఎస్ లో ఉన్నారు..

కార్యకర్తలను బెదిరింపులు చేస్తే ఊరుకునేది లేదు

-నియోజకవర్గంలోని చెరువుల్లో నీళ్లు లేవు..గతేడాది జనగాంలో 259 చెరువులకు గాను 157చెరువులు నింపి రైతులకు సంవృద్ధిగా సాగునీరు అందించడం జరిగింది.. కానీ ఈ సంవత్సరం 249 చెరువులకు గాను కేవలం 5చెరువులను మాత్రమే ఈ ప్రభుత్వం నింపింది..ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎంత ఆయకట్టుకు నీరందిస్తారనే సమాచారం లేకపోవడంతో రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారు..యాసంగిలో లక్ష20వేల ఎకరాలలో వరి సాగు చేయడం జరిగింది..ఈ సారి 60వేల నుంచి 70వేల మధ్యలో వరి సాగు జరుగుతుందా ? లేదా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..కావున జనగామ నియోజకవర్గంలోని బొమ్మకూరు, లద్దునూర్, తపస్ పల్లి రిజర్వాయర్లతో పాటు ఆయకట్టు చేరువులన్ని నింపితే రైతులకు సరిపడు నీరు అందుతుంది..వెంటనే చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవా లని మంత్రులకు వివరించాను..

-నాకు వస్తున్నా జీతం..కష్టం ఉన్న పేద ప్రజలకు మాత్రమే ఇస్తాను..

-ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిలిమా హాస్పిటల్లో పైసా ఖర్చు లేకుండా ప్రతి నెల 120 నుంచి 150వరకు చికిత్స అందిస్తున్నాం..ఇది 5ఇయర్స్ వరకు కొనసాగుతుంది..

-ఎవరూ ఎన్ని ఆరోపణలు చేసిన నేను జనగామ లోనే ప్రజలందరికి అందుబాటులో ఉంటున్నా..

-నియోజకవర్గంలో గుంట భూమి కూడా కొనను..అది నా వ్యాపారం కాదు..భూముల విషయంలో జోక్యం చేసుకోను.నన్ను అందరూ అర్థం చేసుకోండి..

-కాంగ్రెస్ హామీలన్నీ నెరవేర్చేదాకా ప్రజల పక్షాల నిలబడుతాం..ఎంపీ ఎన్నికల్లో మరింత పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం..పదేళ్ల కేసీఆర్ నియోజకవర్గంలో జరిగిన వివరించాలి. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మరింత బలమైన శక్తిగా ఎదుగుతుంది..

## యుటిఎఫ్ 2024 డైరీని ఆవిష్కరించిన తాహసిల్దార్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

టీఎస్ యుటిఎఫ్ 2024 డైరీని కొణిజర్ల తాహసిల్దార్ తఫజుల్ హుస్సేన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ నిబద్ధతగల సంఘమని కొనియాడారు.అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో చొరవ చూపి పరిష్కరించాలని వారి కోరారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ ని కలిసి డైరీ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మండల అధ్యక్షులు షేక్ లాల్ సయ్యద్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ట్రెజరర్ ఏ నాగేశ్వరావు కార్యదర్శి సిహెచ్ వీరస్వామి సీనియర్ కార్యకర్త పి.శాంతయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**చేర్యాల, జనవరి 22 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం దొమ్మాట గ్రామానికి చెందిన చల్లా లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటనలో భాగంగా లక్ష్మి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సోమవారం అక్కడికి చేరుకొని లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుభాషిని, ఎంపీటీసీ వినోద,బి ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గద రాజ్ చందు, ఉల్లెంగల ఏకానందం, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనంతల మల్లేశం, పార్టీ సీనియర్ నాయకులు ఏ శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎల్లారెడ్డి, మరియు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ పల్లి రిజర్వాయర్ నీటితో చేర్యాల ప్రాంత చెరువులు నింపాలి

చేర్యాల,జనవరి 22 అక్షిత ప్రతినిధి: తపాస్ పల్లి రిజర్వాయర్ నీటితో చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి చేర్యాల మండలంలోని తపాస్ పల్లి రిజర్వాయర్ నీటితో చేర్యాల ప్రాంత చెరువులు కుంటలు నింపాలన్నారు. చేర్యాల మెట్ట ప్రాంతం కావడంతో ఈ ప్రాంత చెరువుల్లో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తపాస్ పల్లి రిజర్వాయర్ నీరు చేర్యాల ప్రాంత రైతాంగానికే నీరు అందించాలి తప్ప అక్రమంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వారి ప్రాంతాలకు తరలించుకుపోయారని విమర్శించారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన : ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు సంఘాలకు పోలీస్ అవగాహనను కల్పించారు. నగర పరిధిలోని రైల్వేస్టేషన్ మరియు బస్టాండ్ వైరా రోడ్డు ప్రాంతం నిత్యం ప్రయాణికులతో ఆటోలతో రద్దీగా ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కలిగి ఉండాలనిమద్యం తాగి వాహనాలు నడుపొద్దని ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే ఆకతాయిలపై చర్యలు తప్పవని తెలిపారు. మీ ఆటోలో కూర్చున్న ప్రయాణీకులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందనే విషయాన్ని గ్రహించి



ఆటోలు క్రమపద్ధతిలో నడుపుకోవాని సూచించారు. డ్రైవర్లందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు, వారి వాహనాలకు ఆర్సీ కలిగి ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో నగరంలో పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ అశోక్ ఆర్ఎస్సై సాగర్ ఎస్సై రవి పాల్గొన్నారు.

# మనోచేతన సేవలు అభినందనీయం

## -దివ్యాంగులకు దుస్తులు పంపిణి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మనోచేతన(దివ్యాంగులు)అందిస్తున్న సేవలు అభినందనియమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని మనోచేతన దివ్యాంగులు స్కూల్



విద్యార్థులకు దాత ఇప్ప నిషికాంత్ రెడ్డి సహకారంతో దుస్తులు పంపిణి కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు అందచేశారు.

# ఉర్సు దర్గా ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయండి

## రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హజ్రత్ మాషుక్ రబ్బానీఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. వచ్చేనెల 2,3,4 తేదీల్లో ఉర్సు లోని హజ్రత్ మాషుక్ రబ్బానీ 462 వ దర్గా ఉత్సవాలు జరుగనున్న నేపద్యం లో అట్టి ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు తగు సూచనలు చేశారు. సోమవారం ఉర్సు దర్గా ను క్షేత్ర స్థాయి లో సందర్శించిన మంత్రి సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మసీదు పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు మరుగుదొడ్ల ఏర్పాటు,శానిటేషన్ నిర్వహణ,త్రాగు నీటి ఏర్పాట్లు,వైద్య ఆరోగ్య శాఖ వారు ఉత్సవాలు జరిగే 3 రోజుల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,దర్గా ను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరిచాలని, శాంతి భద్రతలను పరిరక్షించడం తో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నీ దర్గా కు తీసుకురానున్నట్లు తెలిపిన మంత్రి,అన్ని ఏర్పాట్లు ఫిబ్రవరి 2 లోగా పూర్తి కావాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి సి పి బారీ, ఏ సి పి బోనాల కిషన్,దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా,ఉబెద్



బాబా,మగ్దూమ్ మోహియోద్దిన్, బల్దియా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నెహ్రూ యువ కేంద్రా ఆధ్వర్యంలో నేషనల్ యూత్ కల్చరల్ డే




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కమర్తపు భానుచందర్ ప్రోత్సాహంతో డా. దరిపల్లి కిరణ్ సహకారంతో ఖమ్మం రూరల్ మండలం నందుగల దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కాలేజీలో కల్చరల్ డే నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలేజీ యువత ఉత్సాహంగా సంగీతాలాపన మరియు నృత్య ప్రదర్శన చేశారు. ఇందుకు సహకరించినందుకు కాలేజ్ యాజమాన్యానికి మరియు డాక్టర్ డి కిరణ్ కుమార్ కి నెహ్రూ యువ కేంద్ర తరుపున ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ గాదె మనస్విని మరియు కడారి ఉష పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ దద్దరిల్లిన మున్సిపాలిటీలు పల్లెలు

**అక్షితతన్యూస్ ఘట్కేసర్ సోమవారం 22**

శ్రీరామ నామ జపంతో ఘట్కేసర్ మరియు పోచారం మున్సిపాలిటీ ఘట్కేసర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో వీధులన్నీ సోమవారం దద్దరిల్లాయి అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా యువకులు పెద్దలు చిన్నపిల్లలు



శోభయాత్రలో పాల్గొన్నారు శ్రీరాముల వారి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి పాల్గొని రాములవారిని దర్శించుకున్నారు కాషాయ జెండాలు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ డాన్సులు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు పలు మున్సిపాలిటీలు ఘట్కేసర్ మండల వ్యాప్తంగా కాషాయమయం అయిపోయింది పలు ప్రధాన కూడల్లో అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ లో వీక్షించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాములవారిని దర్శించుకున్నారు తదం తరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు..

# బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న జి హెచ్ ఎంసి మొద్దు లచ్చి రెడ్డి







**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

అయోధ్యలో భవ్యమైన రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భముగా శ్రద్ధా భక్తులతో అయోధ్యాపురములో యావత్ భూమండలము పులకించి తరించేలా అత్యంత వైభవముగా జరగబోతున్న "బాలరాముని ప్రాణ ప్రతిష్టా" మహోత్సవాన్ని పురస్కరించుకొని, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 శ్రీ పోచమాంబ %డ% శ్రీ దాస్ ఆంజనేయ స్వామి దేవాలయములో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మొల్లురి నవీన్ శర్మ చే నిర్వహించిన "శ్రీరామ చంద్రమూర్తి" వైభవాన్ని స్మరిస్తూ లి"శ్రీరామ తారక మహామంత్ర యజ్ఞము మరియు "శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం" కార్యక్రమానికి డివిజన్ పరిధిలో నిర్వహించడం జరిగింది మరియు "రామచంద్రుని పట్టాభిషేక మహోత్సవము" తదనంతరము "అయోధ్యారామచంద్రుని ప్రాణ ప్రతిష్టా మహోత్సవ" వీక్షణము (ఎల్.ఇ.డి. స్క్రీన్స్), హారతి, తీర్థప్రసాద అన్నప్రసాద వితరణ మరియు పురవీధుల్లో "స్వామివార్ల ఊరేగింపు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఎం ఎల్ సి ఏవిఎన్ రెడ్డి , ఆలయ చైర్మన్ రాజీ రెడ్డి, కాలనీ అధ్యక్షులు పూర్ణోతం రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కోదాడలో మారు మోగిన రామ నామం

## కాషాయంజెండాలతోవాడవాడలా ర్యాలీలు ఊరేగింపులు

## ఏకకంఠంతో రామనామం పలికిన రామ భక్తులు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కోదాడలో ఎటు చూసినా రామ భక్తుల సందడితో శ్రీరాముని నినాదాలతో మారు మోగింది స్వచ్ఛందంగా ప్రజాప్రతినిధులు, ప్రజలు, శ్రీరామ భక్తులు,ఆంజనేయ స్వామి భక్తులు వాడవాడలా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు కొంతమంది వ్యాపారవేత్తలు స్వచ్ఛంద సంస్థలు యూనియన్ నాయకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు కోదాడ పట్టణంలో ప్రధాన రహదారులలో భారీ ర్యాలీలు నిర్వహించారు స్థానిక 23 వ వార్డులో రామభక్తులు ప్రత్యేక పూజ మండపాలు ఏర్పాటు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం అందజేశారు వెలిశాల బ్రహ్మయ్య వీధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసి భారీ ర్యాలీలు నిర్వహించారు ఓరుగంటి పురుషోత్తం వెంపటి లక్ష్మణరావు పాల్గొన్నారు అదేవిధంగా మార్వాడి షాప్ దుకాణాల యజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న వారు సతీష్ రాజు పురిత్, మహేందర్ ప్రజాపట్, నరసరాంజి, నారాయణ జి, బహుజన్ లాల్ బస్నోయ్, మార్వాడి పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ ఆవరణలో అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని తిలకించే విధంగా పెద్ద స్క్రీన్ లను ఏర్పాటు చేశారు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ యాద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరాముని భారీ ఫ్లెక్సీలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానాలు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు జగిని ప్రసాద్ ఓరుగంటి ప్రభాకర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# సూర్యాపేట వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరగదిండ్ల అంజయ్య

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దండుగుల సైదులు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగినదిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు విచ్చేసి జిల్లా కమిటీ జిల్లాలోని 23 మండలాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలోజిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగాఇరగదిండ్ల అంజయ్య నునియమిస్తూ నియమాక పత్రాలు అందజేశారు తదనంతరం.ఇరగదిండ్ల అంజయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వడ్డెర వాళ్లందరితో మమేకమై జిల్లా మొత్తం ఏకతాటిపైకి వచ్చేలా కృషి చేస్తానని జిల్లాలో ఉన్న వడ్డెరలు కలిసికట్టుగా ఉండి రానున్న రోజుల్లో వడ్డెర ఎస్టీ సాధన హక్కుకై ఎలాంటి యుద్ధానికి ఐనా సిద్ధంగా ఉండాలని కోరుతూ .నా మీద నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎత్తరి గణేష్ రాష్ట్రఉపాధ్యక్షులు.సూర వెంకన్న. రాష్ట్రకమిటీసభ్యులు. ఆలకుట ఉపేందర్.శివరాత్రిరవి. జిల్లాఅధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రాజేష్. జిల్లా ఉపాధ్యక్షులు కొడదల రాంబాబు.మరియు 23 మండలాల అధ్యక్ష కార్యదర్శుల తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదుగాలి... కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ 22వ డివిజన్ దేశాయిపేట రోడ్డులో నిస్సి కార్ ఫోం వాషింగ్ స్టూడియో,డెకరేషన్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి,ముఖ్యాతిథిగా పాల్గొని ప్రారభించి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఎవరో వస్తారు ఎదో చేస్తారని ఎదిరి చూసే కన్న ప్రస్తుతం ట్రెండ్ గ్రహించి ఆయా రంగం లో కృషి చేసి ప్రయత్నాలు సీరియస్ గా చేసి ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధిస్తారని ప్రజలకు కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తే మంచి వ్యాపార అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో తోట శంకర్ రావు,చింతం మధుసుధన్, జూలూరి సదానందం,వేణుమాధవ్,ఎంబాడి మల్లయ్య, పోతరాజు రాజు, శోబన్,భీమ్ రావు వీరాస్వామి,శ్రీనివాస్, ప్రొప్రైటర్ ప్రభు లు పాల్గొన్నారు.



# వందల సంవత్సరాల కల సాకారం అయిన వేళ ఎక్కడ చూసినా శ్రీరామ నామ స్మరణే

## బి జెపి కార్యవర్గ సభ్యులు ,శేరిలింగంపల్లి కంటేస్టేట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

కోట్లాది మంది భారతీయుల హిందువుల నమ్మకానికి ప్రతీక అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గచ్చిబౌలి డివిజన్, లింగంపల్లి డివిజన్ , కొండాపూర్ డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ , మియాపూర్ డివిజన్ ,హాఫీజ్ పేట్ డివిజన్, చందానగర్ డివిజన్ లలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ రాముని శోభాయాత్ర కార్యక్రమాలు , బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష వీక్షణ, పూజలు , అన్నదాన కార్యక్రమాలలో పాల్గోన్న భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు ,బీజేపీ శేరిలింగంపల్లి కంటేస్టేట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయుల 550 సంవత్సరాల నాటి స్వప్నం అయోధ్య శ్రీరామ మందిర నిర్మాణం ,అందరి కలలను సాకారం చేస్తూ నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయం నేడు అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలందరికి అయోధ్య శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహెూత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు, స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని , సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్న అన్నారు, కార్యక్రమలలో రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరూరా అయోధ్య రాముని సంబరాలు.

## గరిడేపల్లి రామాలయం వద్ద లైవ్ టెలికాస్ట్.

## ప్రతి ఊరిలో అన్నదాన కార్యక్రమాలు.

## అబ్బిరెడ్డి గూడెంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని ప్రతి ఊర్లో అయోధ్య రామని సంబరాలను ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి స్థానిక రామాలయం వద్ద ఎల్ఈడి స్క్రీన్ లైవ్ టెలికాస్ట్ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది. 3200 మంది భక్తులు పాల్గొని వీక్షించిన అనంతరం స్థానిక రామాలయాన్ని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని స్థానిక రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమాలే కాకుండా అప్పన్నపేట, గానుగు బండ కొండాయిగూడెం గ్రామాలలో గ్రామస్తుల సహకారంతో స్థానిక రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు భజన కార్యక్రమాలు పూజారి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈరోజు జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాలలోని ప్రజలు యువకులు మహిళా భక్తులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది.

# కే.వి.కే గడ్డిపల్లిలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై రైతులకు, యువతకి శిక్షణ ప్రారంభం




**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వారి ఆర్థిక సాయంతో శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నందు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై రెండు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికీ ముఖ్య అతిథులుగా వి.అనిల్ కుమార్ సూర్యాపేట జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిలేషన్ షిప్ మేనేజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతి లో తేనెటీగల పై శిక్షణ కార్యక్రమం అనేది ఈ యువతకు, రైతులకు, స్వయం ఉపాధితో పాటు అధిక ఆదాయాన్ని, పొందవచ్చునని తేనెటీగల వల్ల ఆదాయం ఆరోగ్యం ఉపాధి కూడా లభిస్తుందని తెలిపారు, తర్వాత సుకుమార్ బ్రాంచ్ మేనేజర్ ఎస్బిఐ గడ్డిపల్లి వారు మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ శాఖ పరంగా ఇతర సబ్సిడీలు, లోన్స్ రైతులు, యువతకు ఉపయోగించుకోవాలని వారికి ఎంతో సాయంగా ఉంటామని తెలిపారు. డి.నరేష్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ మాట్లాడుతూ కే.వి.కే నందు జరిగే వివిధ శిక్షణా కార్యక్రమాల, ఉత్పత్తుల గురించి వివరించడం జరిగింది. ఉద్యాన శాస్త్రవేత్త సి.హెచ్.నరేష్ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంల ఉద్దేశం, తేనెటీగ పేంపకముల లాభాలు గురించి తెలియజేశారు. తర్వాత కృషి విజ్ఞాన కేంద్రం లోని వివిధ ప్రదర్శన క్షేత్రలైన జీవన ఎరువులు, అజోల్లా, బత్తాయి , మామిడి నర్సరీ మరియు హరిత గృహాల లో కూరగాయల నారు పెంపకం, తేనెటీగల పెంపకం , వర్మి కంపోస్ట్, కోడి పిల్లల పెంపకం, ఫిష్ కల్చర్ మొదలైనవి సందర్శించారు .ఈ కార్యక్రమంలో ఐ.టీ.సీ మేనేజర్ వి.విక్రమ్, కే.వి.కే శాస్త్రవేత్తలు ఎన్.సుగంధి, డాక్టర్ టి.మాధురీ, ఎ.కిరణ్ కేవికే సిబ్బంది మరియు 115 మంది తేనెటీగ శిక్షణార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి....**

టి ఎస్ ఎంపీ జి ఎస్ . ఏ ఐ కే ఎఫ్, ఏ .ఐ .ఏ. డబ్ల్యు . ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కూకట్ పల్లి తహ సిల్దార్ వారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర మైదాన ప్రాంత గిరిజన సంఘం ఏ ఐ కే ఎఫ్, ఏ ఐ ఏ. డబ్ల్యు. ఎఫ్, రాష్ట్ర కమిటీలు ప్రభుత్వానికి కోరడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైదన ప్రాంతా గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వి. తుకారాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని రెండు లక్షల రైతు పంట రుణాలను మాఫీ చేయాలని రైతు భరోసా కింద ఎకరాకు 15వేల రైతుల ఖాతాలో జమ చేయాలని రైతుల వరి పంటకు బోనస్ గా ప్రకటించిన క్వింటకు 500 తక్షణమే అమలు చేయాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మికులకు 12000 చొప్పున ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తించి గుర్తింపు కార్డులను ఇచ్చి రైతు భరోసా రైతు భీమా పంట రుణాలు పంట నష్టపరిహారాలు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలని ధరణి లోపాలను సవరించి వాస్తవ సాగుదారులను గుర్తించి రికార్డులలో నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వి. తుకారాం నాయక్ కోరినారు

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి.. రేవరెంట్ ఫాదర్ ముప్పాళ్ళ జేవియర్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని రెవరెంట్ ఫాదర్ ముప్పాళ్ళ జెవియర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరిధిలోని పొనుగొడు గ్రామంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జరిగిన స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో జర్మనీ కి చెందిన స్టెండర్ గ్రూప్ ద్వారా రెవరెంట్ ఫాదర్ ముప్పాళ్ళ జెవియర్ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవరెంట్ ఫాదర్ ముప్పాళ్ళ జెవియర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే,మాధవసేవ అని అందుకే ప్రతి ఒక్కరూ మానవ సేవ చేయాలని అప్పుడే మనం భగవంతునికి సేవ చేసినట్లని అన్నారు. మనం ఉన్నత చదువులు చదివి ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా మన దేశాన్ని, పుట్టిన ఊరిని, చదివిన పాఠశాలను మరిచి పోకుండా వాటి అభివృద్ధి కి తమ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. పిల్లలు కష్టపడి చదివి తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ రెవరెంట్ ఫాదర్ అరికె జోనేష్, కరస్పాండెంట్ ఫాదర్ జోస్ జోసెఫ్, ప్రిన్సిపల్ సిస్టర్ అనూష,స్ఫూర్తి సొసైటీ చైర్మన్ ముప్పాళ్ళ దయాకర్, రెవరెంట్ ఫాదర్ తోట జోసెఫ్, సిస్టర్స్ జైమోల్,మేరీ, అరుణ, వీరస్వామి, జరీన,ఉపేంద్ర చారీ, జ్యోతి,మమత, ఝాన్సి, కిరణ్,గురుస్వామి, ఎం.నాగరాజు, చందన,లక్ష్మి, జి.నాగరాజు, బోధనేతర సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 67వ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు భారతీయ విద్యా భవన్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

బి హెచ్ ఈ ఎల్ టౌన్ షిప్ లోని భారతీయ విద్యాభవన్స్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి 67 వ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ నెల 4 వ తేదీ నాడు బి.హెచ్ ఇ. ఎల్ లో జరిగిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటరీలో తమ విద్యార్థులు నవనీత, యశ్విర్ లు బంగారు పతకాలు సాధించి నేటి అనగా మంగళవారం 23 నుండి 25 వరకు హైదరాబాద్ లోని దోమలగూడ లో జరగబోయే రాద్రస్థాయి పోరీలకు ఎంపికయ్యారని తెలిపారు. దీంతో పాటుగా తమ విద్యార్థులు రీతిరెడ్డి, అమృత లు ఇదివరకే జాతీయ స్థాయి లీటిల్లో పాల్గొని ప్రతిభ కనబరచారని వారికి అభినందనలు తెలిపారు. గెలుపొందిన విధ్యార్థులదరికీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, హెడ్ మిసెస్ ఖాను నిర్మల, క్రీడా ఉపాధ్యాయులను అభినందిస్తూ వారి ఆనందం నూ వ్యక్తం చేసారు.

# రామ కృష్ణనగర్‌లో వైభవంగా శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట సంబురాలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అయోధ్య శ్రీ రామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం శుభసందర్భంగా అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ శుభసందర్భంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణా నగర్ లోనీ సీతా రామ దేవాలయాల వద్ద అత్యంత వైభవంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాల హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసినారు,అనంతరం రామ కృష్ణ నగర్ మెడ్ ప్లస్ సర్కిల్లో ఏర్పాటు చేసిన శ్రీ రామని ఫ్లెక్స్ వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా వాల హరీష్ రావు మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయుల సుందర స్వప్నం అయోధ్య శ్రీ రామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం శుభసందర్భంగా అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ శుభసందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఎన్నో ఏండ్ల కళ నెరవేరిన శుభతరుణం అని, ఆ శ్రీ రాముని కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియచేసారు. అధ్యాత్మిక శోభ సంతరించుకున్న వేళ ,వాడ వాడ ల రామయ్య భజనలతో మారుమోగుతున్నాయి, రెప రెపలాడుతూ ఎగిరే రామ ద్వాజలతో, రామ నామ సంకీర్తన చేసే సాధు సంతులతో విధి, వాడా, దేశం అంతటా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది అని , జగం అంతా రామ నామ స్మరణంతో మారుమోగుతుంది అని, ఈ శుభ ఘడియలు ఎంతో ఆనందయకంగా ఉంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాల హరీష్ రావు తో పాటు విష్ణు రెడ్డి, ఉమామహేశ్వర రావు,ప్రసాద్ రెడ్డి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ,ప్రమోద్,సుబ్రమణ్యం కాలనీ వాసులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# హిందువులంతా ఐక్యంగా ఉండి రాముని బాటలో నడవాలి

**అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట హిందువులకు అద్భుత ఘట్టం**

**అన్నప్రసాద వితరణలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

అయోధ్య రామ మందిరంలో హిందువులంతా గర్వంగా చెప్పుకునేలా శ్రీరామచంద్రుడి ప్రాణ ప్రతిష్ట జరగడం హిందువులకు ఒక అద్భుత ఘట్టమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. రామ జన్మభూమి అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అన్నదాన వితరణ నిర్వహించి మాట్లాడారు. ప్రపంచంలోని హిందువుల అంతా గర్వపడే రోజు ఇది అన్నారులి. వందల ఏళ్ల నిరీక్షణ అనంతరం ఎన్నో అడ్డంకులు అవంతరాలు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడమే కాకుండా విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయడం మనందరి అదృష్టమన్నారు. ఆదర్శవంతుడైన శ్రీరాముని పాలనలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లారని రామాయణంతోపాటు పుస్తకాల్లో మనం చదువుకున్నామని గుర్తు చేశారు.నాటి రామాయణంలో ఎన్నో గొప్ప విషయాలు భవిష్యత్ తరాలకు అందించారని దాన్ని ఆదర్శంగా చేసుకునే నేడు మన జీవితం సాగుతుందన్నారు. ప్రపంచంలో ఏ మతానికి లేని గొప్పతనం హిందూ మతానికి ఉందని హిందువులంతా ఐక్యంగా ఉండే రాముని బాటలో నడవాలన్నారు.హిందువుల కల అయోధ్య రామ మందిరాన్ని పూర్తిచేసి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేసిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని హిందువులంతా ఏకమవుతున్నారని ఆనందం వ్యక్తం చేస్తూ ఈ అన్నదాన వితరణ చేయడం జరిగింది . ఈ అన్నదానాన్ని రాముని ప్రసాదంగా భావించి ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం, తిరుమలగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సామ ఆంజనేయులు,రాజేష్, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, బిక్కు మల్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్, పర్వతం శ్రీధర్, గజ్జల వెంకటరెడ్డి, మంచాల రంగయ్య, తేరటపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై కళాకారుల కళాజత ప్రదర్శన



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణ పై కళాకారుల కళాజత ప్రదర్శన నిర్వహించారు...కాగా కళాకారులు తమ ఆట పాటలతో.. ఈ రోజుల్లో యువత చెడు అలవాట్లకు గురి ఆవుతున్నరని స్టయిల్ పేరుతో కటింగ్ షాపుకు వెళ్లిన వ్యాధి ఉన్న వ్యక్తికి ఒక బ్లేడు తో కటింగ్ చేసి అదే బ్లేడు తో మనకు కటింగ్ చేయడం వల్ల మనకు కూడా అలాంటి వ్యాధులు వస్తాయని అలాంటి చెడు అలవాట్లకు దగ్గరిగా ఉంటే తమ జీవితాలు సైతం నాశనం అవుతాయని అన్నారు మరియు ఎయిడ్స్ ఉన్న మనుషులు కూడా తగు జాగ్రత్తలో ఉండటం వల్ల మనకు కూడా ఎటువంటి హానీ కలగదని చెప్పారు అలాంటి అనుమానం ఉన్నవారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల డీఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ కి వెళ్లి చికాగోలు చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో ఓ.ఆర్.డబ్లు లుకుంబాయి కళాజత బృంద నాయకులు కాత్లే శ్రీధర్ అధ్వర్యంలో లో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు చాహకటి తాను బాయి కార్యదర్శి ఆనంద్ దత్తు కళాకారులు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సోమవారం కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో వేబేక్స్ ద్వార అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి 17 దరఖాస్తులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే పిదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధించిన శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ఈరోజు స్వీకరించిన దరఖాస్తులలో తాసిల్దార్ కార్యాలయాలకు 12 దరఖాస్తులు వచ్చినవని అధికారులు మండలాలు జరిగే ప్రజావాణి కార్యక్రమాలలో ప్రజల సమస్యలు పరిష్కరించనందుకే జిల్లా కార్యాలయంలో జరిగే ప్రజావాణికి వస్తున్నారని మండల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జనవరి 26 తేదీన జరిపే ఓటర్స్ డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాలుగు నియోజకవర్గాలలో ఓటర్స్ డే పై జరుగుతున్న రంగోలి, కబడ్డీ, పోటీలలో విజేత అయిన వారిని 24 వ తారీఖున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గాల వారీగా గెలిచిన కబడ్డీ టీములకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి, అలాగే మహిళలకు నిర్వహించే రంగోలి పోటీలలో నాలుగు నియోజకవర్గాల్లో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ,12 టీములకు 25వ తారీఖున కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సూర్యాపేట పట్టణంలోని పెరేడ్ గ్రౌండ్ నందు జరిగే రిపబ్లిక్ డే నందు బహుమతులు అందజేయబడతాయని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తమ సిబ్బందితో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు ఓటర్స్ డే సందర్భంగా ప్రత్ణి కూడా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.రిపబ్లిక్ డే దినోత్సవం పట్టణంలోని నిర్వహించబడుతుందని పెరడు గ్రౌండ్లో నిర్వహించబడుతుందని వివిధ శాఖల అభివృద్ధిపై స్టాల్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు సంస్కృతి కార్యక్రమాలు కొరకు అని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు .

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో సురేష్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ కుమార్ సి పి ఓ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మాధవరెడ్డి డివైస్ వెంకటరెడ్డి డిడబ్ల్యువో జ్యోతి పద్మ ఎస్సి అభివృద్ధి అధికారి శిరీష డిపిఓ యాదయ్య అగ్రికల్చరల్ అధికారి రామారావు నాయక్ అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.